RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 264 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

బుధవారం
01, ఫిబ్రవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల

**జూన్ 5 నుంచి 12వ తేదీ మధ్య పరీక్షలు**

**హైదరాబాద్,జనవరి31(ప్రజామంటలు):** గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షా తేదీలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఖరారు చేసింది. జూన్ 5 నుంచి 12వ తేదీ మధ్య ఎగ్జామ్స్ నిర్వహి ంచాలని నిర్ణయించింది. మెయిన్స్ పరీక్షను ఇంగ్లీష్, తెలుగుతో పాటు ఉర్దూలో నిర్వహించనున్నారు. క్వాలిఫైయింగ్ పేపర్ అయిన జనరల్ ఇంగ్లీష్ లో ప్రశ్నలు పదో తరగతి స్థాయిలో ఉంటుందని ప్రకటించింది. ఇంగ్లీష్ పరీక్షలో వచ్చే మార్కులను ర్యాంకుల ఖరారులో పరగణలోకి తీసుకోమని టీఎస్పీఎస్సీ స్పష్టం చేసింది. మెయిన్ పరీక్షలను ఉదయం10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహిస్తారు. జూన్ 5 న

మిగతా... 2లో

### స్థిరమైన ప్రభుత్వంతో

# సుస్థిర అభివృద్ధి

### ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది

- ఆర్టికల్ 370 నుంచి ట్రిపుల్ తలాక్ వరకు స్థిర నిర్ణయాలు
- రానున్న 25 ఏళ్లు అమృతకాలంగా మరింత ముందుకు
- పేదరిక రహిత భారత్ నిర్మాణం లక్ష్యం
- అవినీతిరహిత దేశం కోసం భారత్ అడుగులు
- దేశ నిర్మాణంలో యువ, మహిళా శక్తిదే కీలక పాత్ర
- ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ నిర్ణయాలు
- ప్రభుత్వంలో పెరిగిన జవాబుదారీ తనం
- 2047 నాటికి సువర్ణ భారత్ నిర్మాణం
- ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం



**న్యూఢిల్లీ,జనవరి31(ప్రజామంటలు):** ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తు న్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. అన్ని రంగాల్లో దూసుకు పోతున్న భారత్‌పై ప్రపంచదేశాలన్నీ ఆధారపడే పరిస్థితి వచ్చిందని చెప్పారు. సుస్థిరమైన ప్రభుత్వం కారణంగానే దేశం అభివృద్ధిలో పరుగులు తీస్తోందని అన్నారు. రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము బాధ్యతలు చేపట్టాక ఉభయసభలనుద్దేశించి తొలిసారి ప్రసంగించా...

మిగతా... 2లో

### భారత బడ్జెట్‌పై

## ప్రపంచ దేశాల దృష్టి

- ఆర్థిక సంక్షోభల నేపథ్యంలో మన బడ్జెట్ ఆశాకిరణం
- అన్ని అంశాలపై చర్చకు ప్రభుత్వం సిద్ధం
- సమావేశాల్లో ఆరోగ్యకరమైనచర్చకు స్వాగతం
- పార్లమెంట్ వద్ద మీడియాతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జనవరి31(ప్రజామంటలు):** ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి నెలకొనడంతో అందరి దృష్టి భారతదేశ బడ్జెట్‌పై ఉందని ప్రధాని మోడీ అన్నారు. ఆర్థిక సంక్షోభం వేళ మన



బ్జడెట్ ప్రపంచానికే ఆశాకిరణమని అన్నారు. పౌరుల ఆశలు, ఆకాంక్షలు తీర్చేందుకు యత్నిస్తున్నమాని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తొలిసారి ప్రసంగం చేయనున్నారు. పార్ల మెంటులో బడ్జెట్ సమావేశాలు ప్రారంభానికి ముందు పార్లమెంట్ వద్ద ప్రధాని మోడీ మాడియాతో మాట్లాడారు. భారత రాష్ట్రపతి ముర్ము మొదటిసారి పార్లమెంట్‌లో ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించబోతున్నారని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. 'ఇది భారత రాజ్యాంగానికి ఇచ్చే గౌరవం. ఆదివాసీ లకు, మహిళకు ఇచ్చే గౌరవం' అని అన్నారు. పార్లమెంటులో నూతన సభ్యుడు ఎవరైనా మాట్లాడాలనుకుంటే

మిగతా... 2లో



### భారత ఆర్థిక వ్యవస్థ..

## పటిష్టంగా...

- ప్రపంచదేశాలతో పోలిస్తే మెరుగైన స్థానలో భారత్
- 2023-24లో 6-6.8శాతం ఆర్థిక వృద్ధిరేటు ఉండొచ్చు
- రానున్న ఏడాదిలో 7శాతం వృద్ధిరేటు అంచనా వేశశాం
- భారత ఆర్థిక వ్యవస్థపై అధికధరలు, ఉక్రెయిన్ యుద్ధం ప్రభావం
- భారత్‌లో తగినంతగా విదేశీ మారకద్రవ్యం
- కరోనా సంక్షోభం నుంచి వేగంగా కోలుకున్న ఆర్థిక వ్యవస్థ
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటన
- పార్లమెంట్‌లో ఆర్థికసర్వే ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి

**న్యూఢిల్లీ,జనవరి31(ప్రజామంటలు):** ప్రపంచదేశాలతో పోలిస్తే భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉందని పార్లమెంట్‌లో ఆర్థికసర్వే ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. 2023-24లో ఆర్థిక వృద్ధిరేటు 6-6.8శాతం ఉండే అవకాశం ఉందన్నారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో 7 శాతం వృద్ధిరేటు అంచనా వేశామని, కాని అతి కాస్త తగ్గే అవకాశం ఉందన్నారు. అధికధరలు,ఉక్రెయిన్ యుద్ధం భారత

మిగతా... 2లో



### నేడు లోక్‌సభ ముందుకు

## వార్షిక బడ్జెట్

**మరోమారు బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న నిర్మలమ్మ**

**జనాకర్మక బడ్జెట్ ఉంటుందన్న అంచనాలు**

**ఐటి మినహాయింపులపై వేతన జీవుల ఆశ**

**న్యూఢిల్లీ,జనవరి31(ప్రజామంటలు):** ఫిబ్రవరి 1న కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనుంది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా

మిగతా... 2లో

### బిజెపి పాలనలో ప్రజలకు

## ధరల మోత..!

- ఎవరి పాలన అరిష్టమో ప్రజలే చెప్పాలి
- చేరదీసి పెద్ద చేసిన..పార్టీపైనే విమర్శలా..?
- ఈటెల తీరు తల్లిపాలు తాగి రొమ్ముగుద్దినట్లుంది
- మోడీ ఎవరికి దేవుడో బండి సంజయ్ చెప్పాలి
- జమ్మికుంట సభలో విరుచుకు పడ్డ మంత్రి కెటిఆర్

**హుజూరాబాద్,జనవరి31(ప్రజామంటలు):** సీఎం కేసీఆర్ పాలన రాష్ట్రానికి అరిష్టమని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్య లపై మంత్రి కెటార్ ఘాటుగా


మిగతా... 2లో



## 15ఏళ్లు పైబడిన వాహానదారులకు షాక్

- ఏప్రిల్ 1 నుంచి కొత్త నిబంధనలు అమలు

**న్యూఢిల్లీ,జనవరి31(ప్రజామంటలు):** కాలుష్య నివారణతో పాటు రోడ్డు ప్రమాదాల తగ్గించేందుకు కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ బలమైన నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే పాత వెహికల్స్‌ను తుక్కుగా



మార్చేందుకు వెహికల్ స్క్రాపేజ్ పాలసీని కేంద్రం ప్రకటించింది. అలాగే 15ఏళ్లు పైబడిన అన్ని ప్రభుత్వ వాహనాల వాడకాన్ని ఏప్రిల్ 1 నుంచి ఆపేస్తున్నట్లు కేంద్రం వెల్లడించింది. తాజాగా దీనిపై కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల అభివృద్ధి శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టమైన ప్రకటన చేశారు.పరిశ్రమల సంస్థ ఫిక్కీ నిర్వహించిన కార్యక్రమంలో సోమవారం పాల్గొన్న గడ్కరీ.. 15 ఏళ్లు దాటిన కేంద్ర

మిగతా... 2లో



### రాష్ట్రపతి ప్రసంగంలో సమస్యలపై

## ప్రస్తావన ఏదీ..?

- రాష్ట్రపతి ప్రసంగంతో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం
- ఎన్డీఏ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్
- ముర్ము ప్రసంగాన్ని బహిష్కరించిన బిఆర్ఎస్, ఆప్

**న్యూఢిల్లీ,జనవరి31(ప్రజామంటలు):** కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ పనితీరుపై బీఆర్ఎస్ ఎంపీ కే కేశవరావు (కేకే) తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. కేంద్ర బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా పార్లమెంట్ ఉభయసభల్లో రాష్ట్రపతి ప్రసంగం అనంతరం పార్లమెంట్ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రపతి ప్రసంగాన్ని తాము విన్నామని, అందులో దేశంలోని ప్రధాన సమస్యలైన ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ప్రస్తావనే లేదని విమర్శించారు. దేశంలో క్రోనీ క్యాపిటలిజమ్ నడుస్తోందని, ప్రజల సొమ్మును బడా వ్యాపారవేత్తలకు కట్టబెట్టేవిధంగా పాలన నడుస్తోందని కేకే మండిపడ్డారు.


మిగతా... 2లో

### కూతురిపై అత్యాచారం చేసిన వ్యక్తికి

## 3 జీవితాలపాటు ఖైదు

**కేరళలో మైనర్ బాలికపై కోవిడ్ కాలంలో దారుణం**


**త్రివేంద్రం జనవరి 31 (ప్రజా మంటలు):** తన మైనర్ కుమార్తెపై పదేపదే అత్యాచారం చేసి, గర్భం దాల్చడానికి కారణమైన వ్యక్తికి, జీవితాంతం మూడు జీవిత ఖైదుశిక్షను కేరళ కోర్టు విధించింది.
అత్యాచారం, తీవ్రమైన లైంగిక వేధింపులు



మరియు లైంగిక వేధింపులతో పాటు భారతీయ శిక్షాస్మృతి మరియు లైంగిక నేరాల నుండి పిల్లలను రక్షించే (పోక్సో) చట్టం, ప్రత్యేక పబ్లిక్ కింద బాధితురాలిని బెదిరించడం వంటి నేరాలకు మంజేరి ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కె. రాజేష్ శిక్ష విధించారు. ఈ కేసులో ప్రభుత్వ ప్రాసిక్యూటర్ గా ఏ.సోమసుందరన్ కేసు వాదించారు. కోర్టు అతడికి రూ.6.6 లక్షల జరిమానా కూడా విధించిందని తెలిపారు. కేసును అబ్దుల్ బషీర్

మిగతా... 2లో

## ప్రజానాడి






## 3న అసెంబ్లీ సమావేశాలు

- 3న గవర్నర్ ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు
- నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,జనవరి31(ప్రజామంటలు):** తెలంగాణ బడ్జెట్ సమావేశాల నోటిఫికే షన్ జారీ అయింది. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఉభయసభలను ఉద్దేశించి శుక్రవారం మధ్యాహ్నం 12:10 గంటలకు గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ అసెంబ్లీలో ప్రసంగించనున్నారు. అయితే గత సమావేశాల కొనసాగింపుగానే నోటిఫికేషన్ జారీ అయింది. గతంలో 3న సమావేశాలు ప్రారంభించి అదే రోజు బడ్జెట్ ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం భావించింది. మారిన షెడ్యూల్ మేరకు 3న గవర్నర్ ప్రసంగం ఉంటుంది. తరవాత గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం ఉంటుంది. వీనిపై సిఎం కెసిఆర్ సమాశానం ఇవ్వడం ఆనవాయితీ. ఆ తరవాతనే బడ్జెట్ ప్రవేశ పెడతారు.




### క్యూనెట్ లాంటి సంస్థలతో

## మోసపోవద్దు

**టిఎస్ ఆర్టీసీ విజిలెన్స్ ఎస్పీగా సంగ్రామ్ సింగ్**

**సంగ్రామ్‌కు శుభాకాంక్షలు తెలిపిన సజ్జన్నార్**

**హైదరాబాద్,జనవరి31:** ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కీలక వ్యాఖ్యలు చేశారు. క్యూనెట్ సంస్థపై గతంలో అనేక కేసులున్నాయన్నారు. క్యూనెట్ సంస్థను నమ్మి ప్రజలు మోసపోవద్దని సజ్జనార్ సూచించారు. ఆయన మీడియాతో మాట్లాడారు. సానియా మీర్జా

మిగతా... 2లో

## మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గా రవి గుగులోతు

- కరీంనగర్ కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు జగిత్యాల కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు
- రాష్ట్రంలో పలువురు ఐఏఎస్‌ల బదిలీ



**హైదరాబాద్, జనవరి 31 (ప్రజా మంటలు):** రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. 15 మంది ఐ ఏ ఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. మంచిర్యాల కలెక్టర్ భారతి హొళికెరిని మహిళా శిశు సంక్షేమశాఖ స్పెషల్ సెక్రెటరీగా నియమించింది. హన్మకొండ కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతును నిజామాబాద్‌కు బదిలీ చేసింది. అమయ్‌కుమార్‌ను మేడ్చల్ మల్కాజ్‌గిరి కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. జగిత్యాల కలెక్టర్ జి రవి ని మహబూబ్నగర్ కలెక్టర్ గా బదిలీ చేయగా, కరీంనగర్ కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు జగిత్యాల కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆదిలాబాద్ కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను హన్మకొండకు, కుమ్రంభీం కలెక్టర్ రాహుల్ రాజ్‌ను ఆదిలాబాద్ కలెక్టర్‌గా పంపింది. నారాయణరెడ్డిని వికారాబాద్ కలెక్టర్‌గా, వనపర్తి కలెక్టర్ షేక్

మిగతా... 2లో

# భారత ఆర్థిక వ్యవస్థ..పటిష్టంగా...

**మొదటి పేజీ తరువాయి..**

ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపాయన్నారు నిర్మలా సీతారామన్. రూపాయి విలువ పతనం కావడం ఆందోళనగా ఉందన్నారు. అయినప్పటికి భారత్ దగ్గర విదేశీ మారకద్రవ్యం తగినంత ఉందన్నారు. కరోనా సంక్షోభం నుంచి భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా కోలుకుంటున్నారు నిర్మలా సీతారామన్. ముర్ము ప్రసంగం అనంతరం మధ్యాహ్నం 12.50 గంటలకు బడ్జెట్ సమావేశాలు తిరిగి ప్రారంభమయ్యాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2022-23 సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక సర్వేను లోక్‌సభలో సమర్పించారు. బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగా బుధవారం పార్లమెంట్‌లో 2023-24 బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. దీనితో పాటు, దేశానికి భవిష్యత్తు ఆర్థిక దిశ, పరిస్థితి ఎలా ఉంటుందో.. రేపు దాని బ్లూప్రింట్ దేశం ముందు ఉంటుంది. ఆర్థిక సర్వేలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 7 శాతంగా అంచనా వేయబడినప్పటికీ, 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక వృద్ధి రేటు 8.7 శాతంగా ఉంది. 2022-23లో ఆర్థిక వృద్ధి రేటు 7 శాతంగా ఉంటుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. గత ఏడాది, 2021-22 ఆర్థిక సర్వే నివేదికను సమర్పించినప్పుడు, 2022-23లో, భారత ఆర్థిక వ్యవస్థ 8 నుండి 8.5 శాతం చొప్పున వృద్ధి చెందుతుందని అంచనా వేయబడింది. ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం, ప్రపంచ ఆర్థిక సంక్షోభం కారణంగా, ఆర్థిక వృద్ధి రేటు గత సంవత్సరం వ్యక్తం చేసిన అంచనాల కంటే తక్కువగా ఉండవచ్చు. కరోనా సంక్షోభ సమయంలో జరిగిన నష్టాన్ని భర్తీ చేశామని.. కరోనా కారణంగా వ్యవసాయంపై కనీస ప్రభావం కనిపించిందని ఆర్థిక సర్వేలో చెప్పబడింది. అధిక ద్రవ్యోల్బణం రేటు కారణంగా ప్రైవేట్ పెట్టుబడులకు ఆటంకం ఏర్పడింది. అయితే, కరోనా కారణంగా రెండేళ్ల కష్టమైంది. కరోనాతో పాటు ద్రవ్యోల్బణం పాలసీలను ప్రభావితం చేసింది. సరఫరా గొలుసు ద్రవ్యోల్బణం సంక్షోభాన్ని పెంచింది.

ప్రభుత్వం మౌలిక సదుపాయాలపై వ్యయాన్ని పెంచింది. కరోనా అతిపెద్ద ప్రభావం సేవా రంగంపై కనిపించింది. ప్రైవేట్-ప్రభుత్వ భాగస్వామ్యం విషయంలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందన్నారు. 2022-23 ఆర్థికసంవత్సరంలో వృద్ధిరేటు 7 శాతం ఉండే అవకాశం ఉందన్నారు.

## బిజెపి పాలనలో ప్రజలకు

# ధరల మోత..!

**మొదటి పేజీ తరువాయి..**

స్పందించారు. ఈటల నీకిది తగునా అని ప్రశ్నించారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో జరిగిన బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొని, మాట్లాడారు. 'సరిగ్గా 14 నెలల కిందట ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించారు. ఆయన ఎన్నో మాటలు చెప్పారు. అమిత్‌షాను తీసుకువస్తా.. నిధుల వరద పారిస్తాం, హుజూరాబాద్‌ను మార్చేస్తాం అన్నారు. పైనో ఇంజిన్ ఉన్నది, బండి సంజయ్ అనే ఇక్కడో ఇంజిన్ ఉన్నది. ఇద్దరం కలిసి పోడిచేస్తాం.. హుజూరాబాద్‌లో ఇదివరకు జరగని అద్భుతాలు అన్ని చేస్తామని చాలామాటలు చెప్పారు. రూ.3వేల పెన్షన్ ఇస్తామన్నరు. నిధుల వరద పారిస్తామని చెప్పారు. ఒక్క పైసా ఢిల్లీ నుంచి వచ్చిందా? అని ఆలోచించాలని కోరుతున్నానని అన్నారు. మాటలు కోటలు దాటుతయ్.. చేతలు మాత్రం కడప దాటయ్. ఎన్నికల్లో బాగా నరికారని అంటూ కేటీఆర్ మండిపడ్డారు. హుజూరాబాద్‌లో ఏదో చేస్తామని బీజేపీ కబుర్లు చెప్పిందని మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. ఈటల రాజేందర్‌ను హుజూరాబాద్‌కు పరిచయం చేసింది కేసీఆర్ అన్నారు. తండ్రిలాంటి కేసీఆర్‌ను పట్టుకొని ఈటల విమర్శిస్తున్నారని అన్నారు. రాజకీయంగా జన్మనిచ్చిన పార్టీని ఈటల దూషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి పాలన దేశానికి అరిష్టమో ఈటలకు తెలియదా?, ప్రజల ఖాతాల్లో 15 లక్షలు వేస్తామని మోదీ చెప్పారు.. వేశారా?, ఢిల్లీ నుంచి ఒక్క పైసా అయినా వచ్చిందా? బండి సంజయ్ మోదీని దేవుడు అన్నారు... మోదీ ఎవరికి దేవుడు. రూ.400 ఉన్న గ్యాస్ ధర.. వెయ్యికి పెంచినందకు మోదీ దేవుడా?, నిత్యావసర ధరలు పెంచినందుకు మోదీ దేవుడా? అని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. హుజూరాబాద్ గడ్డమీద గులాబీ జెండా ఎగరాలన్నారు. నెల రోజుల కిందట ఈటల రాజేందర్ కేసీఆర్ పాలన రాష్ట్రానికి అరిష్టం అని స్టేట్‌మెంట్ ఇచ్చాడు. ఈటల రాజేందర్ అనే వ్యక్తి ఉన్నడని హుజూరాబాద్ నియోజకవర్గానికి పరిచయం చేసింది తండ్రిలాంటి కేసీఆర్ కాదా? 33 మంది టికెట్ కోసం పోటీపడ్డా వాళ్లందరిని కాదని అవకాశం ఇస్తే.. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దినట్టు తండ్రిలాంటి కేసీఆర్‌ను పట్టుకొని కేసీఆర్ పాలన రాష్ట్రానికి అరిష్టం అనవచ్చునా? రాజకీయంగా వేరు పడినా.. రాజకీయంగా జన్మనిచ్చిన పార్టీని, తండ్రిలాంటి వ్యక్తిని పట్టుకొని అరిష్టమని మాట్లాడు తున్నరు ఇది మీకు తగునా అని ప్రశ్నిస్తున్నా అని కెటిఆర్ ఎదురుదాడి చేశారు. 2022 నాటికి ఇండ్లు లేని వారందరికీ భారత్‌లో ఇండ్లు ఇస్తాం. రైతుల ఆదాయం డబుల్ చేస్తా. ఇంటింటికీ నల్లా పెట్టి నీళ్లిస్తా. కరెంటు లేని ఊరు ఉండది. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తా.. ఇవన్నీ మోదీ చెప్పిన మాటలు కావా అని నిలదీసారు. 2022 వరకు కల్లా భారతదేశాన్ని భూతలస్వర్గం చేస్తా.. అమెరికావాళ్లే వచ్చి లైన్ కట్టాలి వీసాల కోసం అని చెప్పిన మాట వాస్తం కాదా? 2022 దాటి 2023 వచ్చింది మరి ఏమైంది. 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎనిమిదేళ్లలో యువతను మోసం చేసిందుకు యువతకు దేవుడా? పప్పు, నూనె, చింతపండు ధరలు పెరిగినయ్ అంటే పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం కాదా? 2014 మోదీ అధికారంలోకి వచ్చిన రోజు పెట్రోల్ లీటర్‌కు రూ.70. క్రూడాయిల్ బ్యారెల్‌కు డాలర్‌కు 90. ఇప్పుడు అదే ధర ఉన్నది. ఆ రోజు 90 డాలర్లు బ్యారెల్. ఈ రోజు 90 డాలర్లు బ్యారెల్‌కు దొరుకుతోంది. ఆ రోజు పెట్రోల్ రూ.70 ఇవాళ రూ.110 ఎలా



పెరిగిందన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం కేంద్రంలో పేదలను కొట్టి.. పేదలకు పెట్టే ప్రభుత్వం. కాకులను కొట్టి గద్దలకు పెట్టే ప్రభుత్వం' అంటూ కేటీఆర్ విమర్శించారు. ఇకపోతే ఈటల రాజేందర్ పై మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కూడా విమర్శలు చేశారు. అవ్వా, అయ్యా సచ్చిపోతా అంటే ఈటలను ఇక్కడి ప్రజలు గెలిపించారని అన్నారు. పెంచి పెద్ద చేసిన పార్టీపైనే కొందరు పిచ్చికుక్కల్లాగా ఒర్రుతున్నారని ఈటలపై మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతుబంధు ఉందా అని ఆయన ప్రశ్నించారు. అక్కడ ఇచ్చే పింఛను కేవలం రూ.500 మాత్రమేనని చెప్పారు. అసలు బండి సంజయ్ ఎంపీగా ఉండి ప్రజలకు ఏం చేశాడని నిలదీశారు. బీజేపీని దగ్గరకు రానిస్తే నాశనమైపోతామని చెప్పారు. గ్యాస్, పెట్రోలు ధరల పెరుగుదల వల్లే ఇతర నిత్యావసర ధరలు పెరుగుతున్నాయని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బీజేపీని తరిమికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హుజూరాబాద్ అభివృద్ధి కోసం ఏమడిగినా చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మరోసారి ఇక్కడి ప్రజలు తప్పు చేయవద్దన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపి వినోద్ కుమార్, మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత బడ్జెట్‌పై

# ప్రపంచ దేశాల దృష్టి

**మొదటి పేజీ తరువాయి..**

వారిని ప్రోత్సహిస్తుందన్నారు. దేశ ఆర్థికమంత్రి కూడా మహిళ అని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తుందన్నారు. అందరి ఆకాంక్షలు నెరవేర్చేలా నిర్మలా సీతారామన్ బడ్జెటట్ రూపొందించారని భావిస్తున్నానని చెప్పారు. 'ఇండియా ఫస్ట్.. సిటిజన్ ఫస్ట్' అనే కాన్సెప్ట్ ను ముందుకు తీసుకువెళ్తామన్నారు. విపక్ష సభ్యులు అన్ని అంశాలపై పార్లమెంట్ లో లేవనెత్తేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అన్ని అంశాలపై సభలో చర్చ జరగాలని కోరుకుంటున్నానని అన్నారు. దేశాభివృద్ధికి ఇదే కీలక సమయమని, దేశ ఆర్థిక పురోగతి వంటి అంశాల్లో ప్రపంచానికి భారత్‌పై మరింత విశ్వాసం పెంపొందించేలా పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు వేదిక కావాలని ప్రధాని మోడీ అభిలషించారు. వీటన్నింటిపై హృదయపూర్వకంగా చర్చించేందుకు ప్రతిపక్షాలు సహకరించాలని కోరారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల ప్రారంభానికి ముందు మీడియాతో ప్రధాని మాట్లాడుతూ, సమావేశాలకు ఎంపీలకు స్వాగతం పలుకుతున్నామని, నేటి ప్రపంచ పరిస్థితుల్లో భారత్‌కు ఎన్నో గొప్పగొప్ప అవకాశాలు ఉన్నాయని, దేశాభివృద్ధికి కీలకమైన సమయంలో అర్థవంతమైన చర్చలు జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. చర్చలు ఫలప్రదం కావడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. అవకాశాలు సద్వినియోగం చేసుకుంటేనే ఆర్థిక పురోగతి సరికొత్త శిఖరాలకు చేరుతుందని చెప్పారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలు దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతిపై ప్రపంచానికి భరోసా ఇస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ సమావేశాలు.. దేశ ఆర్థిక వృద్ధిపై ప్రపంచానికి భరోసా ఇచ్చేందుకు ఉపయోగపడ తాయని అన్నారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో.. భారత్‌కు అనేక అవకాశాలు పొంచి ఉన్నాయని చెప్పారు. ప్రస్తుత సమావేశంలో రాజకీయ పార్టీలన్నీ నాణ్యమైన చర్చకు సహకరిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపీలు, అన్ని రాజకీయ పార్టీలు సమగ్రమైన చర్చలు జరిగేలా చూస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ఎన్నికల ప్రభావం ఈ సమావేశాలపై, చర్చలపై ఉంటుందనేది నిజమే. ఎన్నికలు నడుస్తూనే ఉంటాయి. కానీ బడ్జెట్ అనేది ఏడాది మొత్తానికి మార్గనిర్దేశం అందిస్తుంది. ఈ సమావేశాలు ఎంత ఫలప్రదమైతే.. ఈ ఏడాది దేశం ఆర్థికంగా పురోగమిం చేందుకు అన్ని అవకాశాలు లభిస్తాయన్నారు.

# నేడు లోక్‌సభ ముందుకు వార్షిక బడ్జెట్...

**మొదటి పేజీ తరువాయి..**

సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అయితే ఈ 2023-24 బడ్జెట్ పై భారీ అంచనాలు ఉన్నాయి. ఆర్థిక ప్రతికూల పరిస్థితులు, పలు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో కేంద్రం ఎలాంటి ప్రకటన చేయనుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈసారి ఉత్కంఠగా సాగే అవకాశం ఉంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు మంగళవారం నుంచి ప్రారంభం అయ్యాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ మరోమారు బుధవారం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ సారి బడ్జెట్‌పై బడుగు, వేతన జీవులు భారీ ఆశలు పెట్టుకున్నారు. సంపన్నులకు ముఖ్యంగా ఆదానీ, అంబానీలకు అనుకూల సర్కారు అనే ముద్ర పడడం వంటి కారణాలతో ఈ సారి జనాకర్షక బడ్జెట్ ఉంటుందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు జరగగబోతున్న క్రమంలో ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం కొంతయినా జనాకర్శక విధానం అవలంబించే అవకాశం లేకపోలేదు. లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన గంట తర్వాత రాజ్యసభలో బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశపెడతారు. బడ్జెట్ సమావేశాల తొలి రెండు రోజులు ప్రశ్నోత్తరాల సమయం, జీరో అవర్ ఉండవు. ముఖ్యంగా మధ్యతరగతికి ఆదాయపన్ను విషయంలో ప్రామాణిక తగ్గింపునును పెంచడంతోపాటు.. చిన్న, సూక్ష్మ వ్యాపార సంస్థలు, వ్యవసాయ, గ్రామీణ రంగాలు, మహిళలకు చేయూతనిచ్చే అనేక పథకాలు ప్రవేశపెడతారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. మోదీ ప్రభుత్వం ఇప్పటి వరకూ అనుసరించిన వైఖరికి భిన్నంగా ఈసారి బడ్జెట్ ఉంటుందని, రానున్న సంవత్సరాలకు దిశా నిర్దేశం చేస్తుందని ఈ వర్గాల అంచనా వేస్తున్నాయి. త్వరలో పలు రాష్ట్రాలకు ఎన్నికలు జరుగుతున్నందున వీటిపై ప్రభావం ఉండేలా బడ్జెట్ ఉంటుందన్న చర్చ సాగుతోంది. బుధవారం ఉదయం 11గంటలకు లోక్‌సభలో నిర్మలా సీతారామన్ 2023-24 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రవేశపెడతారు.రెండో తేదీ నుంచి నాలుగు రోజుల పాటు రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అంశంపై చర్చకు కేటాయించినట్లు లోక్‌సభ సెక్రటేరియట్ వర్గాలు వెల్లడించాయి. ఫిబ్రవరి 7న ప్రధాని నరేంద్ర మోదీ చర్చకు సమాధానమిచ్చే అవకాశం ఉంది. ఈసారి బడ్జెట్ సమావేశాలు రెండు దశల్లో జరగనున్నాయి. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 12 వరకు తొలి దశ, మార్చి 14 నుంచి ఏప్రిల్ 8 వరకు రెండో దశ సమావేశాలు నిర్వహించనున్నారు. మూడు ఈశాన్య రాష్ట్రాలతో పాటు త్వరలో పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో బడ్జెట్ సమావేశాలపై అటు అధికారపక్షం, ఇటు విపక్షాలు ఆసక్తిగా తమ వైఖరితో ముందుకు సాగే అవకాశం ఉంది. ఈ సమావేశాలను రాజకీయాలకు అనుకూలంగా ఉపయోగించుకుని ఒకరిపై మరొకరు పైచేయి నిరూపించేందుకు ఇరు వర్గాలు ప్రయత్నించ వచ్చునని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. స్వల్పకాల వ్యవధి, సావధాన తీర్మానాలపై చర్చలతో పాటు బిల్లుల ఆమోదానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. అంతేకాక బ్జడెట్ సమావేశాల్లో అత్యధిక సమయం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చతో పాటు.. బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చకే సరిపోతుంది. వాడివేడి చర్చలకు విపక్షాలు సిద్ధంవివిధ అంశాలపై ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి.ఇకపోతే వేతన జీవులతో పాటు పలువురు ఇన్‌కమ్ టాక్స్ వెసలుబాటు కోరుకుంటుననారు. జీఎస్టీ స్లాబుల్లో తగ్గుదల కావాలని కోరుకుంటున్నారు. భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ వంటి సంస్థ కూడా దేశవ్యాప్తంగా విస్తరించలేకపోయిందన్న మాటలు వినిపిస్తున్నాయి. కరోనా మహమ్మారి ప్రభావం తర్వాత బీమా.. హెల్త్ బీమా గురించి ఇండియన్లలో కొంత అవగాహన పెరిగింది. అందుకే గతేడాది బీమా పాలసీల కొనుగోళ్లలో కొంత పురోగతి నమోదైంది. ఇన్సూరెన్స్ రంగంలో ఇన్వెస్ట్‌మెంట్స్ కూడా పెరిగాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఆర్థిక సంవత్సర (2023-24) బ్జడెట్‌లో రాయితీలు, మినహాయింపులు ఇవ్వాలని బీమా పరిశ్రమ ఆశిస్తున్నది. ప్రత్యేకించి హెల్త్ ఇన్సూరెన్స్ మీద జీఎస్టీ రేట్ తగ్గించాలని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను అభ్యర్థిస్తున్నది. ప్రతియేటా వేతన జీవులు సమర్పించే ఐటీ రిటర్న్‌లో మినహాయింపులు కూడా కావాలని కోరుకుంటున్నారు. ఆదాయం పన్ను చట్టంలోని 80సీ సెక్షన్ కింద ఇచ్చే రాయితీలు పెంచాలన్న అభ్యర్థనలు వస్తున్నాయి. కనుక కుటుంబాలు చిన్నాభిన్నం కాకుండా వైద్య ఖర్చుల నుంచి రక్షణ కల్పించడానికి ప్రతి ఒక్కరూ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకునేలా సర్కార్ ప్రోత్సాహం అందించాలని కోరుతున్నారు. ఇప్పుడు మనదేశంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు రిటైర్మెంట్ అయిన తర్వా నిలకడగా పెన్షన్ అందించే కొలువులు తక్కువ. కనుక ఉద్యోగ సమయంలోనే పలు పెన్షన్ స్కీమ్‌ల్లో పెట్టుబడులు పెట్టాలి. రిటైర్మెంట్ తర్వాత ఆయా పెట్టుబడుల నుంచి వచ్చే ఆదాయంతో జీవనం సాగించాల్సి ఉంటుంది. అంతే కాదు.. ఇప్పుడు పెన్షన్-యాన్యుటీ పేమెంట్స్ టాక్స్ పరిధిలోకి వస్తాయి. జీవిత బీమా సంస్థల పెన్షన్ పథకాలపై ఆదాయం పన్ను చట్టం 80సీ సెక్షన్ కింద పన్ను మినహాయింపులు ఇవ్వాల్సి ఉంది.

## మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌గా

# రవి గుగులోతు

(మొదటి పేజీ తరువాయి)

యాస్మిన్ భాషాను కుమ్రంభీం ఆసిఫాబాద్‌కు, మెదక్ కలెక్టర్ ఎస్ వెంకట్రావును సూర్యాపేట కలెక్టర్‌గా, ఎస్ హరీశ్‌రాను రంగారెడ్డి, రాజశ్రీ షాను మెదక్ కలెక్టర్‌గా నియమించింది.

మహబూబ్‌నగర్ అడిషనల్ కలెక్టర్ తేజ ఎస్ పవార్ వనపర్తి కలెక్టర్‌గా, ఉట్నూరు ఐటీడీఏ పీవో క్రాంతి వరుణ్‌రెడ్డి నిర్మల్ కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది.

## కూతురిపై అత్యాచారం చేసిన వ్యక్తికి

# 3 జీవితాలపాటు ఖైదు

(మొదటి పేజీ తరువాయి)

దర్యాప్తు చ్చి, నిందితునికి శిక్షపడేలా చేశారు.

కేసు వివరాలు :, 2021 మార్చిలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో తొలి అత్యాచార ఘటన జరిగిందని ఎస్పీపీ తెలిపారు. కోవిడ్-19 మహమ్మారి కారణంగా, అప్పటి 15 ఏళ్ల బాలికకు ఆన్‌లైన్ తరగతులు ఉన్నాయి. ఆమె తండ్రి ఆమెను తన బెడ్‌రూమ్‌లోకి లాగి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమెపై అత్యాచారం చేశాడని, బాధితురాలు అభ్యంతరం చెప్పడంతో ఆమె తల్లిని చంపేస్తానని బెదిరించాడని ఎస్పీపీ తెలిపారు. గతంలో మదర్సాలో ఉపాధ్యాయు డుగా చేసిన ఇతడు, ఇంట్లో ఎవరూ లేని సమయంలో, అక్టోబర్ 2021 వరకు అనేక సందర్భాల్లో తన కుమార్తెపై అత్యాచారం చేశాడు. నవంబర్ 2021లో శారీరక తరగతులు పునఃప్రారంభ మైనప్పుడు, బాధితురాలు పాఠశాలకు వెళ్లడం ప్రారంభించింది. ఆ సమయంలో ఆమెకు కొంత కడుపునొప్పి వచ్చిందని, వైద్యుడి వద్దకు తీసుకెళ్లారు, కానీ ఏమీ కనుగొనబడలేదు.

జనవరి 2022లో ఆమె నొప్పి గురించి మళ్లీ ఫిర్యాదు చేసినప్పుడు, ఆమెను ప్రభుత్వ వైద్య కళాశాలకు తీసుకెళ్లారు. అక్కడ ఆమె గర్భవతి అని తేలిందని, ఆ సమయంలో బాలిక తన తండ్రి నేరస్థుడని చెప్పిందని పోల్సు అధికారి తెలిపారు. పోలీసులకు సమాచారం అందించి, కేసు నమోదు చేసి తండ్రిని అరెస్టు చేశారు.

వైద్యపరంగా గర్భం తొలగించిన తర్వాత సేకరించిన అమ్మాయి, పిండం మరియు తండ్రి డి ఎన్ ఏ ఆధారాలు సేకరించి, డీఎన్ఏ విశ్లేషణలో బాలిక తండ్రి నేరస్థుడని రుజువైనట్లు ఎస్పీపీ తెలిపారు. నిందితులను దోషులుగా నిర్ధారించడంలో డీఎన్ఏ ఆధారాలతో పాటు బాధితురాలు, ఆమె తల్లి వాంగ్మూలాలు కీలకంగా ఉన్నాయని తెలిపారు.

## గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల

**మొదటి పేజీ తరువాయి..**

వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నది. అందులో 11వ తేదీ ఆదివారం కాబట్టి ఆ రోజు పరీక్ష ఉండదని వెల్లడించింది. జనరల్ ఇంగ్లిష్ పేపర్ మినహా మిగతా అన్ని పేపర్లకు అభ్యర్థులు తాము ఎంచుకున్న భాషలో పరీక్ష రాసుకోవచ్చని పేర్కొంది. కాగా, గత ఏడాది అక్టోబర్ 16న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,86,051 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. గ్రూప్-1 ద్వారా మొత్తం 503 పోస్టులను భర్తీ చేయనున్న టీఎస్‌పీఎస్సీ ఒక్కో పోస్టుకు 50 మంది చొప్పున మెయిన్స్‌కు ఎంపిక చేసింది. అంటే ప్రిలిమ్స్‌కు హాజరైన వారి నుంచి 25,150 మంది అభ్యర్థులను మెయిన్స్ పరీక్షకు ఎంపిక చేసింది.

## 15ఏళ్లు పైబడిన వాహనదారులకు షాక్

**మొదటి పేజీ తరువాయి..**

రాష్ట్ర ప్రభుత్వాలు, రవాణా సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన తొమ్మిది లక్షలకు పైగా వాహనాలు ఏప్రిల్ 1 నుంచి రోడ్డెక్కవని చెప్పారు. వాటి స్థానంలో కొత్త వాహనాలు రానున్నాయని తెలిపారు. అలాగే ఇథనాల్, మిథనాల్, బయో-సీఎన్‌జీ, బయో-ఎల్ఎన్‌జీ, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని సులభతరం చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. '15 సంవత్సరాలు పైబడిన తొమ్మిది లక్షలకు పైగా ప్రభుత్వ వాహనాలను స్క్రాప్ చేయాలని నిర్ణయించాం. కాలుష్యానికి కారణమయ్యే అన్-ఫిట్ బస్సులు, కార్లు రోడ్డెక్కవు. వాటి స్థానంలో ప్రత్యామ్నాయ ఇంధనాలతో కొత్త వాహనాలు వస్తాయి. దీని వల్ల వాయు కాలుష్యం చాలా వరకు తగ్గుతుంది' అని గడ్కరీ వెల్లడించారు. ఈ విషయానికి సంబంధించి రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఇటీవల ఒక నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. దీని ప్రకారం, ఏప్రిల్ 1 నుంచి 15 సంవత్సరాల కంటే పాతవైన ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల యాజమాన్యంలోని బస్సులతో సహా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన అన్ని వాహనాల రిజిస్ట్రేషన్ రద్దు చేస్తారు. రక్షణ విభాగం, శాంతిభద్రతల పర్యవేక్షణ, ఇంటర్నల్ సెక్యూరిటీ కోసం ఉపయోగించే స్పెషల్ పర్పస్ వెహికల్స్(సాయుధ, ఇతర ప్రత్యేక వాహనాలు)కు ఈ రూల్ వర్తించదు. రిజిస్ట్రేషన్ అయిన తేదీ నుంచి 15 ఏళ్లు దాటిన ఇలాంటి వాహనాలను మోటార్ వెహికల్స్ (రిజిస్ట్రేషన్ అండ్ ఫంక్షన్స్ ఆఫ్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీ) రూల్స్-2021కు అనుగుణంగా ఏర్పాటు చేసిన రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీస్‌లో డిస్పోజ్ చేయాలని నోటిఫికేషన్ పేర్కొంది. 2021-22 బడ్జెట్‌లో కేంద్రం ఈ పాలసీని ప్రవేశపెట్టింది. దీని ప్రకారం పర్సనల్ వెహికల్స్‌కు 20 ఏళ్ల తర్వాత, కమర్షియల్ వెహికల్స్‌కు 15 ఏళ్ల తర్వాత ఫిట్‌నెస్ టెస్ట్‌లు చేస్తారు. ఫిట్‌నెస్ లేని వాటిని తుక్కుగా మార్చాల్సి ఉంటుంది. ఈ పాలసీ 2022 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రభుత్వం ఏర్పాటు చేసే ఆటోమొబైల్ స్క్రాపింగ్ ఫెసిలిటీలో పాత వాహనాలను తుక్కుగా మార్చుకోవచ్చు. ఆ తర్వాత కొనుగోలు చేసిన కొత్త వాహనాలపై రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు 25 శాతం వరకు రోడ్డు ట్యాక్స్ రాయితీని అందిస్తాయి.

## క్యూనెట్ లాంటి సంస్థలతో మోసపోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రచారం చేయడం దేశ ప్రజలను మోసగించినట్టేనని ఆర్టీసీ ఎండీ అన్నారు. ప్రముఖులతో ప్రకటనలు ఇస్తూ కొన్ని సంస్థలు మోసం చేస్తున్నాయని తెలిపారు. అలాగే క్యూనెట్ సంస్థ లావాదేవీలపై ఈడీ దర్యాప్తు కొనసాగుతోందని సజ్జనార్ చెప్పారు. క్యూనెట్ సంస్థకు ప్రకటనలు ఇచ్చిన అనేకమంది ప్రముఖ నటీనటులకు నోటీసులు ఇచ్చామన్నారు. కంపెనీ పేర్లను మారుస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) విజిలెన్స్ విభాగ ఎస్పీగా ఐపీఎస్ అధికారి డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ బస్ భవన్‌లోని తన ఛాంబర్‌లో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ములుగు ఎస్పీగా ఉన్న ఆయనను టీఎస్ఆర్టీసీ విజిలెన్స్ ఎస్పీగా ప్రభుత్వం ఇటీవల నియమించింది. పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత సంస్థ ఎండీ వీసీ సజ్జనార్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌కు సజ్జనార్ శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ అభివృద్ధి కోసం మంచి ఐపీఎస్ అధికారిని నియమించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు. స్వయంగా డాక్టర్ అయిన సంగ్రామ్ సింగ్ సేవలను తార్నాక ఆస్పత్రిలో సౌకర్యాలను మరింతగా మెరుగు పరచడానికి, సిబ్బంది సంక్షేమానికి వినియోగించుకుంటామని సజ్జనార్ తెలిపారు. పోలీసింగ్ లాగానే ఆర్టీసీ కూడా ప్రజా సేవే అని గుర్తు చేశారు. ములుగు, భూపాలపల్లి ఎస్పీగా ఉన్నప్పుడు ఆదివాసీలకు సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ చేసిన వైద్య సేవలను మెచ్చుకున్నారు. మేడారం జాతర సమయంలో పోలీస్ శాఖకు టీఎస్ఆర్టీసీ పూర్తిగా సహకరించిందిదని, దాని వల్ల అతి పెద్ద గిరిజన జాతర విజయవంతంగా జరిగిందని గుర్తు చేశారు. త్వరలోనే సంస్థకు ఇంకా మంచి రోజులు రాబోతున్నాయని, సంస్థ వృద్ధికి నిబద్ధతతో పనిచేయాలని సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌కి సూచించారు. టీఎస్ ఆర్టీసీ విజిలెన్స్ ఎస్పీగా తనను నియమిం చినందుకు ఈ సందర్భంగా ప్రభుత్వానికి సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ వృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఆర్టీసీ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

# స్థిరమైన ప్రభుత్వంతో సుస్థిర అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి..**

పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆత్మనిర్భర్‌తో ఆధునిక భారత నిర్మాణం జరుగుతోందని అభిప్రాయ పడ్డారు. పేదలు లేని భారత్ కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్న ఆమె.. యువ, మహిళా శక్తి దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అవినీతి లేని దేశం వైపు భారత్ అడుగులేస్తోందని ముర్ము చెప్పారు. దేశాభివృద్ధిలో రానున్న పాతికేళ్లు అత్యంత కీలకమని అన్నారు. 75ఏండ్ల స్వాతంత్య్ర ఉత్సవాలు జరుపుకుంటున్న సమయంలో ఆర్టికల్ 370 నుంచి ట్రిపుల్ తలాక్ వరకు స్థిర నిర్ణయాలతో తమ ప్రభుత్వం ముందుకెళ్తోందని ముర్ము అభిప్రాయ పడ్డారు. 9ఏండ్ల పాలనలో ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిందని, పౌరులందరి అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ముర్ము స్పష్టంచేశారు. దేశానికి అతిపెద్ద ముప్పుగా మారిన అవినీతిని అంతమొందించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వంలో జవాబుదారీతనాన్ని పెంచామని ముర్ము ప్రకటించారు.కొన్ని నెలల క్రితమే అమృత్ మహోత్సవాలు జరుపుకొన్నామని గుర్తు చేశారు. స్వాతంత్య్రం వచ్చి 75 ఏళ్ల ఉత్సవాలు పూర్తిచేసుకున్న.. రాబోయే పాతికేళ్లు దేశానికి ఎంతో కీలకం అని అన్నారు. 2047 నాటికి గత పునాదులపై ఆధునికత సువర్ణ అధ్యాయా లతో కూడిన బలమైన దేశాన్ని నిర్మించాలని, స్వావలంబన, మానవతా ప్రాతిపదికన బలమైన దేశాన్ని నిర్మించాలన్నారు. పేద, మధ్యతరగతి, యువత, మహిళలు సహా అన్ని వర్గాల పౌరులు అభివృద్ధి చెందాలి.. సమాజానికి, దేశానికి బాటలు చూపించడంలో యువత, మహిళలు ముందుండాలి.. యువత అందరికంటే రెండడుగులు ముందుండాలని అన్నారు. పౌరులందరి అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ రోజు దేశంలో స్థిరమైన, నిర్భయ, నిర్ణయాత్మక ప్రభుత్వం ఉంది. ఇది పెద్ద కలలను సాకారం చేయడానికి కృషి చేస్తోందన్నారు. రాబోయే పాతికేళ్లలో వికసిత భారతం దిశగా అడుగులు పడాలన్నదే లక్ష్యం అన్నారు. ప్రపంచమంతా భారత్ వైపు ఆశావహ దృక్పథంతో చూస్తోంది. నూతన సాంకేతికత ఆధారంగా పౌరులకు సేవలందుతున్నాయి. అభివృద్ధితో పాటు ప్రకృతిని కాపాడుతున్నామనిద్రౌపది ముర్ము అన్నారు. మాది ప్రజల ఆత్మవిశ్వాసం పెంచే ప్రభుత్వం.సర్జికల్ స్ట్రయిక్ ద్వారా సరిహద్దులు దాటిన ముష్కర మూకలను మట్టుబెట్టాం. ఆర్టికల్ 370 రద్దు, ట్రిబుల్ తలాక్ వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నాం.డిజిటల్ ఇండియా దిశగా భారత్ ముందుకెళ్తోంది. సాంకేతికతను అందిపుచ్చుకొని నూతన ఆవిష్కరణలు తీసుకొస్తున్నాం. పేదల ఆలోచన స్థాయిని కూడా పెంచుతున్నాం. ఆయుష్మాన్ భారత్ వంటి మెరుగైన పథకాలు తీసుకొచ్చాం. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తున్నాం. అవినీతి రహిత వ్యవస్థలను రూపొందిస్తున్నాం. అవినీతికి వ్యతిరేకంగా నిరంతర పోరాటం సాగుతోంది. ప్రభుత్వంలో జవాబుదారీతనం పెంచామని అన్నారు. స్వాతంత్య్రం సిద్ధించి వందేళ్లు పూర్తయ్యే నాటికి మన దేశం పూర్వ వైభవం, ఆధునిక కాలపు సువర్ణాధ్యాయాల అనుసంధానంతో ప్రకాశించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆకాంక్షించారు. మానవతావాద కర్తవ్యాలను నెరవేర్చగలిగే స్వయంసమృద్ధ భారత దేశాన్ని మనం నిర్మించాలన్నారు. రానున్న పాతికేళ్లు అమృత కాలమని, ఈ కాలంలో అభివృద్ధి చెందిన భారత దేశంగా ఎదగాలని ఆకాంక్షించారు. మనందరి కోసం, దేశంలోని ప్రతి పౌరుని కోసం మన కర్తవ్యాలను నెరవేర్చవలసిన కాలం ఇది అని తెలిపారు. నేటి నుంచి అప్పటి వరకు ఉన్న పాతికేళ్ళ సమయాన్ని అమృత కాలంగా అభివర్ణిస్తున్నారు. ఈ అమృత కాలాన్ని సద్వినియోగం చేసుకుని దేశాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.నేడు ప్రతి భారతీయుడి ఆత్మ విశ్వాసం అత్యున్నత స్థాయిలో ఉందన్నారు. నేడు ప్రపంచం మనల్ని చూస్తున్న తీరు అద్భుతమని తెలిపారు. గతంలో మనం ప్రపంచంపై ఆధారపడే వారమని, ఇప్పుడు ప్రపంచమే మనపై ఆధారపడుతోందని చెప్పారు. పేదరికంలేని భారత దేశాన్ని నిర్మించాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా ఉందన్నారు. మధ్య తరగతి ప్రజలు కూడా సంపన్నులు కావాలన్నారు. సమాజానికి, దేశానికి దిశా నిర్దేశర చేయడానికి యువత, నారీశక్తి ముందు వరుసలో ఉండాలని తెలిపారు. కాలానికి రెండు అడుగులు ముందు నిలిచే యువత గల దేశంగా భారత దేశం ఎదగాలన్నారు. అంతుకుముందు రాష్ట్రపతి ద్రౌది ముర్ము రాష్ట్రపతి భవన్ నుంచి ప్రత్యేక కాన్వాయ్‌లో పార్లమెంటుకు చేరుకున్నారు. అక్కడ ప్రధాని మోడీ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ దన్‌కడ్ తదితరులు స్వాగతం పలికారు.

# రాష్ట్రపతి ప్రసంగంలో సమస్యలపై ప్రస్తావన ఏదీ..?

**మొదటి పేజీ తరువాయి..**

ప్రభుత్వం మెచ్చిన బిజినెస్ మాగ్నెట్ గౌతమ్ అదానీ పేరుతో అదానీ చట్టం తీసుకొస్తే సరిపోతుందని ఎద్దేవా చేశారు. దేశంలో అదానీ యాక్ట్ తీసుకురమ్మని ప్రధానికి సూచన చేస్తే బాగుంటుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కేకే సలహా ఇచ్చారు. అదేవిధంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపట్ల తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని కేశవరావు చెప్పారు. కేవలం నరేంద్రమోదీ ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ఎత్తిచూపడానికే తాము ఇవాళ రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. కాగా, ఇవాళ బీఆర్ఎస్‌తోపాటు అరవింద్ కేజ్రివాల్ నేతృత్వంలోని ఆమ్‌ఆద్మీ పార్టీ కూడా రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించింది.

## వైభవంగా ప్రతిష్ఠాపన
# రెండవ రోజు పూజా కార్యక్రమాలు

**జనగామ జనవరి 31 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి మరియు



శ్రీరామనాథ స్వామి(శివ) దేవాలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలు అంగరంగవైభవంగా సాగుతున్నాయి, పురోహిత సార్వభౌమ, జ్యోతిష్య మహర్షి మోహనకృష్ణ భార్గవ యాజ్ఞిక నిర్వహణలో రెండవ రోజు చండీ యజ్ఞము, సుదర్శన యజ్ఞము, ధాన్యాధివాసం, పుష్పాధివాసం, ఫలాధివాసం, శయ్యాధివాసం నిర్వహించారు. కూచిపూడి, పేరిణి నృత్య ప్రదర్శనలు, వీర భద్ర ఖడ్గ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బుధవారం ఉదయం గం" 9.26ని"లకు మీన లగ్నంలో యంత్ర స్థాపనలు, బింబ స్థాపనలు, పూర్ణాహుతి, కుంభాభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులుకాగలరని కోరారు. ఈ కార్యక్రమాల్లో గజ్జెల నర్సిరెడ్డి, కందాడి మల్లారెడ్డి, పాశం శ్రీశైలం, యెలసాని కృష్ణమూర్తి, జక్కా నర్సిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, రాంబాబు, కుర్రెముల సత్యనారాయణ, రాంప్రసాద్, కళ్లెం నాగరాజు, హనుమారెడ్డి, దామోదర్, వెంకట్ రెడ్డి, యాదగిరి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించి
# 50 కేజీల బియ్యం అందజేత

**జనగామ జనవరి 31 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాల ఘణపురం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు



జనగామ ఉపేందర్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందించిన నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిల్ల నర్సయ్య. పాల్గొన్న జిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి, చౌక్కా రెడ్డి, జిల్లా నాయకులు బోయిన శ్రీనివాస్, లింగాల గణపురం ఎంపీటీసీ కేమిడి బిక్షపతి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బర్ల కుమార్, లింగాల గణపురం గ్రామ శాఖ అధ్యక్షులు రాజి రెడ్డి, కడకంచి రవి, కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల రవి.

## ఉత్తమ అవార్డు అందుకున్న
# తహాశీల్దార్‌కు సన్మానం

**ఇబ్రహీంపట్నం జనవరి 31 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ తహాశీల్దార్ మహేశ్వర్ అవార్డు అందుకున్నాసందర్భంగా మంగళవారం అయనను శాలువ పులమాలతో ఘనంగా




సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు ఏలేటి చిన్నారెడ్డి మాట్లాడుతూ పోయిన వర్షా కాలంలో వరద సహాయ కార్యక్రమంలో ఆయన సేవలు అందిచి ప్రజలకు సహాయ సహకారాన్ని అందచేశారన్నారు. రానున్న రోజుల్లో అనేక అవార్డులు అందుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఏలేటి చిన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి అలిశెట్టి మోహన్, ట్రెజరరీ గూడ ముత్యం రెడ్డి, ఉపాధ్యక్షులు జింక శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ అనంత్ రెడ్డి, సభ్యులు రెబ్బటి రాజశేఖర్, గూడ భూమరెడ్డి, వాహబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
# ఉత్తమ కార్యదర్శికి సన్మానం

**ఇబ్రహీంపట్నం జనవరి 31 (ప్రజామంటలు):** ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో విధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి చెదలు నారాయణను





మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ అవరణలో శాలువ పులమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేమూరి లత,లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏలేటి చిన్నారెడ్డి, మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నేమూరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అలిశెట్టి మోహన్, ట్రెజరరి గూడ ముత్యం రెడ్డి, ఉపాధ్యక్షులు జింక శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జింక శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ అనంత్ రెడ్డి, సభ్యులు రెబ్బాటి రాజశేఖర్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## రెండు దశాబ్దాలుగా ప్రజాభిమానం పొందుతున్న
# అభినందన సోషల్ సర్వీసు సొసైటీ

**జనగామ జనవరి 31 (ప్రజామంటలు):** స్వలాపేక్ష లేకుండా ప్రజా సంక్షేమం, చైతన్యమే ధ్యేయంగా స్వచ్ఛంద సేవ కార్యక్రమాల ద్వారా జాగృతం చేయడంలో గత రెండు దశాబ్దాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల ఆదరాభిమానాన్ని పొందుతున్న స్వచ్ఛంద సేవా సంస్థ "అభినందన సోషల్ సర్వీస్ సొసైటీ". జనగామ జిల్లా పెంబర్తి గ్రామంలో కవి, గాయకులు, ఉద్యమకారులు,ప్రముఖ హస్తకళాకారులు అయిలా సోమనర్సింహచారి ప్రారంభించిన ఈ సొసైటీ దినదినం ప్రవర్ధమానమై ఇంతింతై వటుడింతై అన్నట్టుగా ఎదుగుతూ, ప్రజాపక్షం నిలుస్తూ పలు కార్యక్రమాలు నేటికీ నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ప్రజాస్వామ్యానికి పునాదిరాళ్లు ఓటర్లు..అట్లాంటి ఓటర్ వ్యవస్థ పైన చైతన్య కలిగించాలని ముఖ్య ఉద్దేశంతో స్థానిక సంస్థలను మొదలుకొని పార్లమెంటు, శాసనసభ ఎన్నికలు ముందు "అమ్ముకోకు ఓటు తెచ్చుకోకు చేటు" అంటూ ఓటు యొక్క గొప్పతనాన్ని ఔన్నత్యాన్ని చాటి చెబుతూ బ్యానర్లు ప్రదర్శించి ప్రజల్ని ఎంతగానో చైతన్యం చేస్తున్నారు. కేవలం గ్రామంలోనే కాకుండా మండలం చుట్టు ప్రక్కల గ్రామాలకు వేరే వేరే ప్రాంతాలకు కూడా కార్యక్రమాన్ని విస్తరింపజేశారు. పాలకుర్తి, జనగామ, లింగాల ఘనపూర్ ప్రాంతాలలో కార్యక్రమాల్ని నిర్వహించి ఓటర్లను చైతన్యపరచిన అభినందన సొసైటీని అభినందించకుండా ఉండలేం. అదే విధంగా బర్త్డే ట్రీ అంటే పుట్టగానే ఒక వ్యక్తి మొక్కను నాటాలి అనేటువంటి ఒక గొప్ప సంకల్పంతోని పర్యావరణాన్ని పరిరక్షించడమే ధ్యేయంగా పర్యావరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఒక కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపొందించారు. ఇందులో పుట్టినరోజు, పెళ్ళిరోజుల సందర్భంగా ఒక మొక్కను నాటాలని అనే కార్యచరణ రూపొందించారు. ప్రతి గ్రామంలో ఎవరైతే పుట్టినరోజు జరుపుకుంటారో ఆ వ్యక్తి ఆ వ్యక్తి పేరు మీద ఒక మొక్క నాటాలి అనే చైతన్యాన్ని ప్రజలకు కలిగించారు. ఈ మధ్యకాలంలో జనగామ పరిసర ప్రాంతాల్లో గనుక చూసుకుంటే పుట్టినరోజు నాడు మరి మొక్కలు నాటే సంస్కృతి ఏర్పడింది. బర్త్డే ట్రీ ఫౌండేషన్ యొక్క ఆశయం స్పష్టంగా కార్యరూపం దాల్చింది. మొక్కలు నాటి సంరక్షించిన వారికి హరిత మిత్ర అవార్డు యిచ్చి గుర్తింపు, ప్రోత్సాహం అందిస్తున్నారు. అదే విధంగా అంతర్జాతీయ, మహిళా దినోత్సవం నిర్వహించి స్త్రీ శక్తి పురస్కారాలు యిస్తున్నారు. చదువుల తల్లి సావిత్రిబాయి పూలే, జ్యోతిరావు పూలే, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేర అవార్డు కూడా యిస్తున్నారు. విద్యార్థులలో నిగూఢంగా దాగిన శక్తిసామర్థ్యం వెలికి తీయడం కోసం పాఠశాల స్థాయిలో పాటల, ఆటల పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేస్తున్నారు. అదేవిధంగా సామాజిక అంశాల పైన కళారూపాలని ప్రదర్శింపజేసి ప్రజల్ని జాగ్రత్త చేస్తున్నారు. ఇలా





ఎన్నో సామాజిక కార్యక్రమాలు కొనసాగిస్తున్న "అభినందన" స్వరాష్ట్రంలో జిల్లాలు నూతన ఏర్పాటైన క్రమంలో అభినందన జిల్లా స్థాయికి విస్తరించింది. భవిష్యత్తులో మరిన్ని స్వచ్ఛంద కార్యక్రమాలు ప్రజల పక్షాన నిలబడి చేయాలని ఆశిద్దాం. ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేయాల్సి ఉంది. నీకోసం చేస్తే నీలోనే నిలిచిపోతావు. ప్రజల కోరకు ఏదైనా చేయండి ప్రజల్లో ఉండిపోతావనే మహానుభావులు మాటను స్ఫూర్తిగా తీసుకుని సేవా కార్యక్రమాలు చేయాలన్న ఆలోచనలకు ఆశయంతో ఆవిర్భవించిందే అభినందన సోషల్ సర్వీసు సొసైటీ. కార్యక్రమాలు చేసినవి కొన్ని. ఇంకా చేయాల్సిన ఎన్నో ఉన్నాయి.

**అయిలా సోమనర్సింహచారి, అధ్యక్షుడు**

**వ్యక్తి అరోగ్యం అవగాహన కల్పిస్తాం**

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలకు అరోగ్య పరమైన చైతన్యం, అవగాహన కలిగించాలి. వ్యక్తి అరోగ్యమే వ్యవస్థ ఆరోగ్యం అనే దానిపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగించడానికి కార్యక్రమాలు రూపకల్పన చేస్తున్నాం అన్నారు అంబాల శివనాద్ గౌడ్ ప్రధాన కార్యదర్శి.

జి. కృష్ణ, ప్రజామంటలు రిపోర్టర్, జనగామ

# ఎవరు దొంగలించలేనిది విద్య

**ఎస్సీ స్టడీ సర్కిల్ లో ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే, ఇంఛార్జి మున్సిపల్ ఛైర్మెన్**

**జగిత్యాల జనవరి 31 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రం లోని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్ లో 5 నెలల ఫౌండేషన్ కోర్సు శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి కొప్పుల ఈశ్వర్ కృషితో ఎస్సీ స్టడీ సర్కిల్ జిల్లా లో ఏర్పాటు, ఎస్సీ స్టడీ సర్కిల్ నుండి గ్రూప్స్ ప్రిలిమ్స్ కి 21 మంది అర్హత సాధించగా,ఎస్సై ఈవెంట్స్ కి 95 మంది అర్హత సాధించారని అన్నారు. అలాగే రాష్ట్రంలో 11వ బిసి స్టడీ సర్కిల్ జగిత్యాల జిల్లా రావడం, ఎస్ కెఎన్ఆర్ డిగ్రీ కాలేజీలో పోలీస్ ఉద్యోగ అభ్యర్థుల కోసం 10 లక్షలతో రన్నింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టడం, విద్యార్థుల కోసం ఉదయం పౌష్టిక ఆహారం సైతం స్వయంగా అందజేయడం జరిగింది. ఒక కోటి రూపాయలతో లైబ్రరీ నిర్మాణం చేపట్టడం జరిగింది. జగిత్యాల నియోజకవర్గానికి 5 జూనియర్ కాలేజీలు, ఒక డిగ్రీ రెసిడెన్షియల్ కాలేజీ మంజూరు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సంక్షేమశాఖ అధికారి రాజ్ కుమార్, కౌన్సిలర్ ఆరుముల్ల నర్సమ్మ, జెడ్పీటీసీ అశ్విని జాదవ్, ఎస్సీ స్టడీ



సర్కిల్ డైరెక్టర్ నరేష్, సమిండ్ల శ్రీనివాస్, కత్రోజ్ గిరి, రాజేష్, కో ఆర్డినేటర్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం
# అందజేసిన బి.సి. సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి

**జగిత్యాల జనవరి 31 (ప్రజామంటలు):** బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ జిల్లా కలెక్టర్ రవి కి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బి.సి. సంక్షేమానికి భా.రా.స సర్కారు పట్టించుకోవడం లేదని అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్లో బి.సి. ల కోసం రూపాయలు 20 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ,గత ఐదు సంవత్సరాల నుండి ఏ ఒక్క కులానికి బి.సి. కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వలేదని, బి.సి. గురుకుల పాఠశాలలకు, కాలేజీ హాస్టళ్ళకు, సొంత భవనాలు నిర్మించలేదని రాష్ట్ర ప్రభుత్వం హాస్టళ్ళకు, కాలేజీలకు ప్రభుత్వ స్థలాలను కేటాయించాలని అన్నారు. మరియు మన రాష్ట్రంలో బి.సి. కుల జన గణన వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ మరియు పార్లమెంటు లో బిసి బిల్లు ప్రవేశ పెట్టి కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరారు. బిసి విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు కూడా వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి. సంక్షేమ సంఘం జగిత్యాల పట్టణ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్, బి.సి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జీకూరి శ్రీహరి, బి.సి. సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీపతి



రమేష్, బి.సి. సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దీటి వెంకటేష్, బి.సి. సంక్షేమ సంఘం, రాయికల్ మండల అధ్యక్షుడు బండారి సాయిరాజ్ గౌడ్, రాయికల్ పట్టణ అధ్యక్షుడు సామల్ల సతీష్, బి.సి. సంక్షేమ సంఘం, సారంగాపూర్ మండల అధ్యక్షుడు బాస నాగేందర్, మరియు బి.సి నాయకులు తిరుపురం శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ పార్టీల నుండి వైఎస్ఆర్ టిపిలో చేరిక

**జనగామ జనవరి 31 (ప్రజామంటలు):** జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు పలువురు నాయకులు ఇతర పార్టీ నుండి నియోజకవర్గ కోఆర్డినేటర్ సంఘాల యార్మియా ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి జిల్లా అధ్యక్షులు గౌరబోయిన సమ్మయ్య కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసంమదర్భంగా సంగాల యార్మియా మాట్లాడుతూ ఫిబ్రవరి2న వైఎస్ఆర్ టిపి అధ్యక్షురాలు షర్మిళ బహిరంగ సభను జయప్రదం చేయడానికి ప్రజలు అధిక సంఖ్యలో రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధ్యక్షులు ఊరడి శ్రీనివాస్, దారం మనోహర్, గ్రామ శాఖ అధ్యక్షులు బాబు అలియాస్ జగన్, ప్రవీణ్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా
**జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్**

**జగిత్యాల జనవరి 31 (ప్రజామంటలు):** శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని డిపివో కార్యాలయంలో మంగళవారం జగిత్యాల



ప్రెస్ క్లబ్ 2021 అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్పీ భాస్కర్ కు పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ పోలీసులకు మీడియా సహకరించాలని కోరారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధితుల పక్షాన నిలుస్తామని, వారికి న్యాయం జరిగేలా పారదర్శకంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎన్నం కిషన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరునగరి శ్రీనివాస్, ప్రతినిధులు గుండేటి రాజు, గుర్రం చంద్ర శేఖర్, ఆముధ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**దావోస్ పర్యటనలో తెలంగాణ రాష్ట్రానికి 21 వేల కోట్ల పెట్టుబడులు సాధించడంలో విజయం సాధించి, పర్యటన ముగించుకొని మొదటిసారిగా కరీంనగర్ కి విచ్చేసిన ఐటి పురపాలక శాక మంత్రి కేటిఆర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

## ఎంపిడిఓ స్వరూపరాణి
# శ్యామ్ సుందర్ రావు పదవి విరమణ

**జగిత్యాల జనవరి 31 (ప్రజామంటలు):** జగిత్యాల అర్బన్ ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ స్వరూప రాణి శ్యామ్ సుందర్ రావు పదవి విరమణ కార్యక్రమంలో ముఖ్యఅతిథి గా పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే



డా సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ లో భారత దేశంలో 2వ స్థానం రావడం అధికారులు, ప్రజా ప్రతినిధులకు గర్వకారణం. గతంలో కన్నా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు పని ఒత్తిడి పెరిగినా ప్రభుత్వ పథకాల అమలు పట్ల సంతృప్తి కూడా ఉందని అన్నారు. పదవి విరమణ అనంతరం వారి జీవితం ప్రశాంతంగా,సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు ములాసపు లక్ష్మి, రాజేంద్ర ప్రసాద్, జెడ్పీటీసీ మహేష్, ఎంపిడిఓ సంఘం అధ్యక్షులు ప్రవీణ్, సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి గంగాధర్, ఎంపీటీసీ మల్లారెడ్డి,సర్పంచులు స్వప్న రాజేశ్వరరెడ్డి, ప్రభాకర్, జయ, లక్ష్మన్ రావు, ఎంపిడిఓ రాజేశ్వరి, డిఈ రాజేశ్వర్, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి పనులను
# పరిశీలించిన ఎంపీడీవో లంకపల్లి భాస్కర్

**భీమదేవరపల్లి జనవరి 31 (ప్రజామంటలు):** మండలంలోని వంగర గ్రామంలో మన ఊరు మన బడి పనులను ఎంపీడీవో భాస్కర్



పరిశీలించారు. మంగళవారం మండలంలోని వంగర గ్రామంలో చేపట్టిన మన ఊరు-మన బడి పథకంలో కిచెన్ షెడ్ నిర్మాణ పనులు ప్రారంభం చేసి, సైడ్ డ్రైనేజీ పనులు, షాపింగ్ కాంప్లెక్స్ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నాగరాజు, ఎంపీటీసీ కౌసల్య, ఇంచార్జ్ సర్పంచ్ రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజమల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కండె రమేష్, కార్యదర్శి మధు, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ప్రజలకు జవాబుదారీగా నిలవాలి!

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు మొక్కుబడిగా కాకుండా ప్రజల సమస్యలు చర్చించడానికి వేదిక కావాలి. రాజకీయ పార్టీలు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించాలి. దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను చర్చించడానికి వేదిక కావాలి. ప్రధాని మోడీ కూడా మొండి వైఖరి విడనాడి ప్రతిపక్షాలు ప్రస్తావించేందుకు హుందాగా ముందుకు రావాలి. గత ఎనిమిదేళ్లుగా పార్లమెంటులో ఏ విషయంలోనూ సమగ్ర చర్చ జరగలేదు. మోడీ ప్రధాని అయ్యాక సమస్యలపై చర్చ అన్నది లేకుండా పోయింది. వాజయ్‌పేయ్ మొదలు అనేకులు ప్రధానులుగా ఉన్న సమయంలో కూడా చర్చలకు ప్రాధాన్యం ఇచ్చే వారు. అత్యవసర చర్చలకు కూడా అవకాశం ఉండేది. కానీ మోడీ ప్రధాని అయ్యాక పార్లమెంటులో చర్చలు అన్న విధానం మారిపోయింది. పార్లమెంట్ సమావేశాల ముందు మీడియాతో ప్రధాని ఆదర్శాలు చెబుతారు. పార్లమెంటులో ఇవి ఆచరిస్తే మంచిది. వ్యవసాయ చట్టాల సమయంలో ప్రభుత్వం ఎంత నిరంకుశంగా వ్యవహరించిందో దేశం యావత్తూ చూసింది. ఈ విధానం పోయి ప్రజల కోసమే పార్లమెంట్ అన్న విధానం రావాలి. మంగళవారం నుంచి పార్లమెంట్ సమావేశాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో మొదలయ్యాయి. ఈ సమావేశాల్లో బుధవారం ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెడతారు. రాష్ట్రపతి ముర్ము ఉభయ సభల సంయుక్తం సమావేశంలో ప్రసంగించడంతో సమావేశాలు మొదలయ్యాయి. ఈ సమావేశాల ద్వారా ఓ గిరిజన మహిళ రాష్ట్రపతిగా పార్లమెంట్ సమావేశాల్లో ప్రసంగించడం ఇదే మొదలు. ఆమె రాష్ట్రపతి హోదాలో తొలిసారి ప్రసంగించే పార్లమెంట్ సమావేశాలు కావడం విశేషం. మహిళల గురించి గొప్పగా చెబుతున్న మోడీ మహిళా బిల్లును మాత్రం అటక దించడం లేదు. ఇకపోతే దేశం అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. దేశం ఆర్థిక మాంద్యం ఎదుర్కొంటున్న వేళ దేశ సమస్యలను పార్లమెంటులో చర్చించేలా చేయడంలో విపక్షపార్టీలు ఉమ్మడిగా కృషి చేయాలి. అలాగే అధికాపక్షం కూడా తూతూ మంత్రంగా సమావేశాలను కొనసాగించ కుండా ప్రజల సమస్యలపై సమగ్ర చర్చకు అవకాశం ఇవ్వాలి. పార్లమెంట్ ఉన్నదే ప్రజల సమస్యలపై చర్చించడానికి అన్న రాజ్యాంగ లక్ష్యాన్ని గుర్తించాలి. కేవలం రాజ్యాంగ విధుల కోసం సమావేశాలు జరపడం ద్వారా ప్రజలను వంచించరాదు. అలాగే అధికారపక్షం కూడా దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చకు ముందుకు రావాలి. పారదర్శకంగా సమస్యలపై చర్చను ఆహ్వానించాలి. తాము తీసుకుంటున్న నిర్ణయాలపై పార్లమెంట్ వేదికగా ప్రజలకు వివరణ ఇవ్వాలి. పార్లమెంట్ వేదికగా ప్రజలకు భరోసా ఇవ్వడంలో అధికార పక్షానిదే ప్రధాన బాధ్యత కావాలి. పార్లమెంట్ ప్రజలకు



జవాబుదారీగా ఉండాలి. ఇది ప్రభుత్వానికి, ప్రతిపక్ష సభ్యులకు సంబంధించిన వ్యవహారంగా సాగరాదు. నిరుద్యోగం మొదలు, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం, ధాన్యానికి ఖచ్చితంగా మద్దతు ధరలు వంటి అనేక సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలపై చర్చకు ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్చకు ముందుకు రావాలి. ప్రభుత్వం,ప్రతిపక్షం కలసి సమస్యలపై చర్చించి..వాటి పరిష్కారానికి పార్లమెంట్ వేదిక అయ్యేలా సమిష్టి కృషి చేయాలి. విపక్షాలు కూడా పార్లమెంటును గందరగోళంలోకి నెట్టి తమ పంతం నెగ్గించుకునే చర్చా ప్రయత్నాలు మానాలి. పార్లమెంట్ చర్చలకు వేదికే తప్ప బాహాబాహికి కాదని గుర్తించాలి. అనేక అంశాలు దేశం ముందు ఉన్నాయి. వాటన్నింటిని సమగ్రంగా చర్చించే నైపుణ్యంతో ముందుకు సాగాలి. అప్పుడే వారు ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించగలుగుతారు. అంతేకానీ తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్న చందంగా అటు ప్రభుత్వం, ఇటు విపక్షం వ్యవహరించరాదు. నిజానిక దేశంలో ప్రజలు అనేక సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నారు. వాటి పరిష్కారానికి ఎవరు కూడా చొరవచూపడం లేదు. ప్రభుత్వం కూడా తన ధోరణిలో నిరంకుశంగా కొనసాగడం సరికాదు. పార్లమెంట్ వేదికగా ప్రభుత్వం సమస్యల పరిష్కార దిశగా నడుచు కునేలా విపక్షాలు మార్గనిర్దేశనం చేయాలి. రైతు ఆందోళనలు, చైనా దురాక్రమణలు, నిరుద్యోగ సమస్యలు, అధిక దరలు, పెట్రో ధరలు తదితర అనేకానేక సమస్యలపై అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని విపక్షాలు సిద్ధమవుతున్న వేళ వాటిపై సమగ్ర చర్చకు సిద్ధంగా ఉండాలి. దేశంలోని మూడు ఈశాన్యా రాష్ట్రాల్లో ఈ ఫిబ్రదరవిలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తున్న సమయంలోనే బడ్జెట్ సమావేశాలు జరగ బోతున్నాయి. అలాగే మరో ఐదు రాష్ట్రాలకు ఎన్నికలు రాబోతున్నాయి. బడ్జెట్ సమావేశాలు ఆయా రాష్ట్రాల ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయని ఆర్థిక,రాజకీయ నిపుణులు అభిప్రాయపడుతు న్నారు. ఈ అంశాలను కూడా చర్చించాలి. ఇకపోతే బడ్జెట్ సమావేశాల్లో నిబంధనల మేరకు చర్చకు ముందుకు వస్తే ప్రతిష్ఠంభనకు తావుండదని విపక్షాలు గుర్తించాలి. గురువారం నుంచి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదం తెలిపే అంశంపై చర్చ ఆరంభమవుతుంది. వ్యవసాయ సంక్షోభం, రైతులకు కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు, ఆదానీ సంక్షోభం, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకం, నిరుద్యోం వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రతిపక్షాలు అస్త్రశస్త్రాలతో సిద్ధమయ్యాయి. ఈ అంశాలపై ఆత్మరక్షణలో పడడం కన్నా ఎదురు దాడికి దిగడమే మేలన్న దాంతో అధికార పక్షం ఉంటుంది.. పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటంతో ఇరు పక్షాలు తమ అస్త్రాలకు మరింత పదును పెట్టే అవకాశాలే మెండుగా ఉన్నాయి. ఈ సమావేశాల్లో పలు బిల్లులను ప్రభుత్వం పార్లమెంటు ఆమోదానికి పెట్టనున్నది. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలను గట్టెక్కించే వ్యూహంపై దృష్టి సారించగా.. మరోవైపు పార్లమెంట్ వేదికగా దేశంలోని పలు సమస్యలపై ప్రశ్నలు సంధించి కేంద్రాన్ని నిలదీసేందుకు ప్రతి పక్షాలు భావిస్తున్నాయి. ప్రభుత్వ ఉచ్చులో పడకుండా సమస్యలను సామరస్యంగా లేవనెత్తి వాటిని చర్చకు వచ్చేలా చేసుకోవడంలోనే విపక్షాల నైపుణ్యం ఆధారపడి ఉంటుంది. వివిధ అంశాలపై ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు ప్రతిపక్షాలు సిద్ధంకావాల్సిందే. ప్రభుత్వాన్ని సమస్యల పైనే నిలదీయాల్సిందే. తమ రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా సమస్యల ద్వారా ప్రభుత్వాన్ని ఎండగట్టడంలో తప్పులేదు.

జవాబుదారీతనాన్ని నిరూపించుకోవాల్సన బాధ్యత ఇరు పక్షాలపైనా ఉంది. పార్లమెంట్ ఏ మేరకు ప్రజలకు ప్రాధాన్యం ఇచ్చిందో అన్నది ప్రజులు కూడా గమనించడం అవసరం.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## శుభ్రతతోనే విద్య...!

విద్యార్థులందరూ ప్రతిరోజు ప్రార్థనకు హాజరుకావాలని చెప్పింది జానకి టీచర్. రాని వాళ్లకు కఠిన శిక్ష పడుతుందని కూడా చెప్పింది. ఓ రోజున అందరిని లెక్కపెట్టి చూడగా ఒకరు తగ్గారు. ప్రార్థన అనంతరం తరగతి గదికి వెళ్లిన టీచర్ ఈరోజు ప్రార్థనకు హాజరు కాని వారు లేచి



నిలబడాలని చెప్పింది. హారిక లేచి నిలబడి నేను రాలేదు టీచర్ అని బదులిచ్చింది. "నిజమా...! ఎందుకు రాలేదు? అని ప్రశ్నించింది టీచర్.

టీచర్ ఏమంటారో అని విద్యార్థులంతా నిశ్శబ్దంగా ఉండిపోయారు. ఈరోజు కచ్చితంగా హారికకు శిక్ష పడుతుందని విద్యార్థులంతా మనసులో అనుకుంటున్నారు. ఒకరినొకరు చూసుకోవడమే కాకుండా హారిక వైపు చూసి నవ్వారు కూడా. హారిక చదువులో కూడా ముందు ఉంటుంది. ప్రతి టీచర్ ఇచ్చే హెూంవర్క్ అంతా వెంటనే చేస్తుంది. ఇది గిట్టని కొంతమంది విద్యార్థులు హారికకు శిక్ష పడాలని ఆశించారు. ఒకరకంగా చెప్పాలంటే హారికపై అసూయ కూడా ఉంది. "చూడు హారిక తప్పు ఎవరు చేసినా శిక్ష పడుతుంది. నీవు ప్రార్థనకు ఎందుకు రాలేదో కారణం తెలుసుకోవచ్చా...?" అని టీచర్ అడిగింది.

టీచర్... నేను ప్రతిరోజు వచ్చినట్టే ఈరోజు కూడా పాఠశాలకు ముందే వచ్చేసాను. రెండవ లాంగ్ బెల్ కాగానే క్లాసులోని వాళ్లంతా ప్రార్థనకు వెళ్ళిపోయారు. అప్పుడే నేను గదిలోకి వచ్చాను. ప్రతిరోజు శుభ్రంగా కనిపించే తరగతిగది ఈరోజు చెత్తతో నిండి ఉందని గమనించాను. రోజూ శుభ్రం చేసే మారయ్య స్వీపర్ కు జ్వరం వచ్చినట్లు తెలిసింది. అందుకే తరగతి గది దుమ్ము ధూళి కాగితాలతో అశుభ్రంగా ఉందని అనుకున్న. ప్రార్థన జరిగే లోపు క్లాస్ అంతా శుభ్రం చేశాను. ఇంతలో ప్రార్థన ముగిసింది. అందువల్ల నేను ప్రార్థనకు రాలేకపోయాను. స్వీపర్ కు బదులు నీవు ఎందుకు ఊడ్చావని మీరు అడగవచ్చు. మీరే కదా టీచర్... మంచి పని ఎవరైనా చేయవచ్చు అన్నారు . తరగతిగది శుభ్రంగా ఉండడం ఎంత అవసరమో వివరించి చెప్పారు కదా! శుభ్రత లేని చోట కూర్చుని చదివితే మనసు ప్రశాంతంగా ఉండదు. అందుకనే ఈ పని చేసిన టీచర్. తప్పయితే క్షమించండి. మీరు ఏ శిక్ష విధించిన నేను అనుభవించడానికి సిద్ధంగా ఉన్నాను అంది హారిక. చాలా మంచి పని చేశావు హారిక. నీలాగే ప్రతి ఒక్కరూ ఆలోచిస్తే తరగతి గది మాత్రమే కాదు, స్కూల్ మొత్తం ఎంతో శుభ్రంగా ఉంటుంది. అలాగే జనమంతా అలాగే ఆలోచిస్తే ఊరువాడా మాత్రమే కాదు దేశమంతా ఎంతో పరిశుభ్రంగా ఉంటుంది. ఇటువంటి భావనతోనే స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛభారత్ కార్యక్రమాలను మన ప్రభుత్వాలు చేపట్టినవి అని ,శుభ్రత విద్య నేర్పుతుందని తెలియజేస్తూ జానకి టీచర్ హారికను అందరిముందు అభినందించింది.


– కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి
9441561655

# సాహితీ వట వృక్షం జువ్వాడి గౌతమరావు

## ఫిబ్రవరి 1...జువ్వాడి గౌతమరావు జయంతి

ఆయన ఒక సాహితీ వట వృక్షం. స్వయంగా కవి మాత్రమే కాకుండా, ఎందరో సాహితీ వేత్తలకు ఆశ్రయ దాత.

దివంగత ప్రధాని పీ.వి.నరసింహా రావు, కాళోజీ నారాయణరావు, కోవెల సుప్రసన్న, సంపత్ కుమార ఆచార్య, సామల సదాశివ లాంటి సాహితీ దురంధరులతో సాన్నిహిత్యం కలిగి ఉన్నవారు. ప్రధానంగా కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణతో ఆయనకు గల అనుబంధం, విశ్వనాథను కరీంనగర్ రప్పించి, అక్కడి డిగ్రీ కళాశాల ప్రాచార్యునిగా విధులు నిర్వహించేలా చేసింది. తద్వారా ఉత్తర



తెలంగాణకు చెందిన సాహితీవేత్తల సంగమానికి వేదికను ఏర్పరచి, సాహిత్య సుసంపన్నానికి కార్య క్షేత్రాన్ని సిద్ధం చేసింది. ఇలా కరీంనగర్ లో సాహితీ సౌరభాలు గుబాలించ డానికి అహరహం శ్రమించిన సాహితీ ప్రియుడు జువ్వాడి గౌతమరావు. గౌతమ రావు సాహితీ వేత్త నే కాకుండా, స్వాతంత్ర్య పోరాటంలో యోధుడు. సోషలిస్టు భావాలను జీర్ణించుకున్న వ్యక్తి. ఔరంగాబాద్ జైలు గోడలను ఛేదించుకొని వచ్చిన ధైర్యశాలి. పార్టీ పక్షాన 1977లో పోటీ చేసి ఓటమి చెందాడు.

జువ్వాడి గౌతమరావు (ఫిబ్రవరి 1, 1929 – 2012) కరీంనగర్ మండలం ఇరుకుళ్ళ గ్రామంలో 1929, ఫిబ్రవరి 1 న జువ్వాడి గౌతమరావు జన్మించాడు. కరీంనగర్‌లో విద్యాభ్యాసం సాగించాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీఏ ఎల్‌ఎల్‌బీ పట్టా పుచ్చుకున్నాడు. పీవీ నరసింహారావు, కోవెల సుప్రసన్నాచార్య, కోవెల సంపత్కుమారాచార్య వంటి సాహితీ మిత్రులతో ఆయనకు చాలా సాన్నిహిత్యం ఉన్నది. కరీంనగర్ సాహిత్య చైతన్య కేంద్రంగా భాసిల్లడంలో గౌతంరావు పాత్ర అసామాన్యం, అద్వితీయం.

కరీంనగర్‌లో తెనుగు ఉనికిని కాపాడుతూ, అనేక కవితా గోష్ఠులలో పాల్గొంటూ నిరంతర సాహిత్య సేవ చేసిన భాషాభిమాని జువ్వాడి. ఆధునిక కాలంలో అడుగంటి పోతున్న సంప్రదాయ కవితా పరిరక్షణ కోసం పాటు పడ్డాడు. వరంగల్‌లో కాళోజీ, ఆదిలాబాదులో సామల సదాశివ మాదిరిగా కరీంనగర్‌లో జువ్వాడి గౌతంరావు సాహితీ వటవృక్షంగా వేలాది మంది సాహితీ కారులకు ఆశ్రయ మిచ్చాడు. ప్రగతి గామిగా ఉంటూనే విశ్వనాథ రామాయణ కల్పవృక్షానికి, విశ్వనాథకు భక్తుడిగా మారాడు. ప్రేమతో విశ్వనాథుని తన హృదయంలో దాచుకొన్నాడు.

కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణకు జువ్వాడి అత్యంత ఆత్మీయుడు. విశ్వనాథ రచించిన రామాయణ కల్పవృక్షాన్ని శ్రావ్యమైన కంఠంతో తమదైన శైలిలో అంతరార్థాలను విశదీకరిస్తూ రసికులకు వినిపించ గలిగి, అయన మూర్తి తత్వాన్ని ఆవిష్కరించాడు. తానే రచించాడా అన్నంతగా ప్రజల్లోకి రామాయణ కల్పవృక్షాన్ని తీసుకెళ్లాడు. జువ్వాడి ప్రోద్బలంతోనే విశ్వనాథ సత్య నారాయణ కరీంనగర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేశారు. విశ్వనాథ 'భక్తియోగ' అనే పద్యకావ్య సంపుటిని జువ్వాడి కోసం రాసి అంకితం ఇచ్చారు. 'కల్పవృక్షంలో కైకేయి', 'వేయి పడగలలో విశ్వనాథ జీవితం' వంటి జువ్వాడి సాహిత్య వ్యాసాలు సాహిత్యలోకంలో సంచలనాలు సృష్టించాయి.

నవ్య సాహిత్యోద్యమ కాలంలో కవిసామ్రాట్ విశ్వనాథ సత్య నారాయణ కొంతకాలం పాటు "జయంతి" అనే సాహిత్య పత్రిక నడిపాడు. తర్వాత దానికి జువ్వాడి సారథ్యం వహించాడు. వివిధ పత్రికల్లో జువ్వాడి రాసిన వ్యాసాలన్నింటినీ సంకలనం చేసి తెలుగు అకాడమీ మాజీ డైరెక్టర్ వెలిచాల కొండలరావు 'సాహిత్య ధార' పేరుతో ఒక పుస్తకాన్ని ముద్రించాడు. జువ్వాడి సాహిత్య కృషికి గాని, సంపాదకత్వం వహించినప్పటి జయంతి పత్రికకు గాని రావాల్సిన కీర్తి ప్రతిష్ఠలు రాలేదు. అయినా జయంతి సంపాదకుడిగా ఆయన సంపాదకత్వం పత్రికా రంగానికే వన్నె తెచ్చింది. నాడు ఇంటర్ చివరి సంవత్సరం చదువుతున్న సి.నారాయణరెడ్డి తొలి కవిత అచ్చయింది ఆ పత్రికలోనే. జీవితమంతా సాహితీ అధ్యయనం తోను, విశ్వనాథ కల్పవృక్ష గానంతోను గడిపాడు. ఇటీవలే విశ్వనాథ ప్రత్యేక సంచికను సాహిత్యపీఠం ఆయనకు అంకితం చేసింది.




-ఆర్కె సంగనభట్ల
9440595494

# బిబిసి డాక్యుమెంటరీపై రభస

2013లో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రజలు దూరదర్శన్, ఇతర మీడియాలలో వచ్చే వార్తలను నమ్మడం లేదని, 'నిజమైన, ఖచ్చితమైన' సమాచారం కోసం బిబిసి వైపు చూస్తున్నారని అంటూ స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ 2013లో ఓ బహిరంగ సభలో పేర్కొనడం గమనార్హం. అయితే, కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి భారత్ కు వ్యతిరేకంగా పలు కథనాలను బిబిసి ప్రసారం చేస్తూ వస్తున్నదని అందరికీ తెలుసు. ఆ మాటకు వస్తే బ్రిటిష్ ప్రభుత్వ అక్రమాలను సహితం బిబిసి బయటపెట్టిన సందర్భాలు అనేకం ఉన్నాయి.

కారణం ఏమైతేనేమి మొదటి నుండి బిబిసితో పాటు అమెరికాలోని ప్రముఖ మీడియా సంస్థలు మోడీ వ్యతిరేక కథనాలను వ్యాపింప చేయడం కోసం ఆసక్తి చూపుతున్నాయి. మనం మీడియా స్వతంత్రత గురించి ఎంతగా మాట్లాడుకున్నా భారత దేశంలో మాదిరిగా ఐరోపా, అమెరికా దేశాలలో సహితం మీడియా కొన్ని పారిశ్రామిక వర్గాల ప్రయోజనాలు కాపాడేందుకు ప్రయత్నం చేస్తుంటుంది.

రెండు దశాబ్దాల క్రితం గుజరాత్‌లో జరిగిన హింసాకాండ మరోసారి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని వెంటాడుతున్నది. వాస్తవాలు కాకుండా భావోద్వేగ రాజకీయాలే ప్రాధాన్యతను సంతరింప చేసుకున్న ప్రస్తుత పరిస్థితులలో గుజరాత్‌లో అసలు ఏమి జరిగిందో, వాస్తవాలు ఏమిటో అప్పట్లోనే ఎవ్వరూ పట్టించుకోలేదు. అయితే, అవకాశం




చిక్కినప్పుడల్లా ఈ సంఘటనలను లేవనెత్తి రాజకీయ ప్రయోజనం పొందే ప్రయత్నం అందరూ చేస్తున్నారు. తాజాగా ఆనాటి సంఘటనలపై బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీని భారత ప్రభుత్వం అత్యవసర అధికార నిబంధనలను ఉపయోగించుకొని సోషల్ మీడియాలో నిషేధించిన తర్వాతనే రాజకీయంగా దుమారం కలిగించడం ప్రారంభమవడం గమనార్హం. అక్కడక్కడా, ముఖ్యంగా కొన్ని విశ్వవిద్యాలయాల్లో దీనిని ప్రదర్శించడం జరుగుతుంది.అంటే, ఓ విధంగా ప్రభుత్వం నిషేధం విధించిన ఉద్దేశం ఎదురు తిరిగిన్నట్లయింది. ఈ సందర్భంగా 2013లో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రజలు దూరదర్శన్, ఇతర మీడియాలలో వచ్చే వార్తలను నమ్మడం లేదని, 'నిజమైన, ఖచ్చితమైన' సమాచారం కోసం బిబిసి వైపు చూస్తున్నారని అంటూ స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ 2013లో ఓ బహిరంగ సభలో పేర్కొనడం గమనార్హం. అయితే, కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి భారత్ కు వ్యతిరేకంగా పలు కథనాలను బిబిసి ప్రసారం చేస్తూ వస్తున్నదని అందరికీ తెలుసు. ఆ మాటకు వస్తే బ్రిటిష్ ప్రభుత్వ అక్రమాలను సహితం బిబిసి బయటపెట్టిన సందర్భాలు అనేకం ఉన్నాయి.

కారణం ఏమైతేనేమి మొదటి నుండి బిబిసితో పాటు అమెరికాలోని ప్రముఖ మీడియా సంస్థలు మోడీ వ్యతిరేక కథనాలను వ్యాపింప చేయడం కోసం ఆసక్తి చూపుతున్నాయి. మనం మీడియా స్వతంత్రత గురించి ఎంతగా మాట్లాడుకున్నా భారత దేశంలో మాదిరిగా ఐరోపా, అమెరికా దేశాలలో సహితం మీడియా కొన్ని పారిశ్రామిక వర్గాల ప్రయోజనాలు కాపాడేందుకు ప్రయత్నం చేస్తుంటుంది. ఆయా దేశాలలో పారిశ్రామిక వర్గాలే రాజకీయ పార్టీల విధానాలపై ప్రభావం చూపుతూ ఉంటాయి. బిబిసి డాక్యుమెంటరీ విశ్వసనీయత అంశం అటుంచితే, ఈ సందర్భంగా భారత ప్రభుత్వ స్పందన తీరు ఆందోళన కలిగిస్తున్నది. పారదర్శకంగా, నిబ్బరంతో వ్యవహరించకుండా ఆందోళనకర ధోరణి ప్రదర్శిస్తున్నట్లు స్పష్టం అవుతున్నది. ప్రభుత్వం ఇప్పటి వరకు అధికారికంగా ఆ డాక్యుమెంటరీపై నిషేధం విధింపలేదు. కేవలం సోషల్ మీడియా సంస్థలను మాత్రమే వాటిని బ్లాక్ చేయమని కోరింది.

సోషల్ మీడియాలో నిషేధించి ప్రభుత్వం జాతీయ టివి న్యూస్ ఛానల్స్‌లలో, ముఖ్యంగా ప్రభుత్వ అనుకూల ఛానల్స్‌గా పేరొందిన వాటిల్లో బిబిసి డాక్యుమెంటరీపై చర్చలను మాత్రం అనుమతిస్తుంది. తద్వారా డాక్యుమెంటరీలో అసలు ఏముందో తెలుసుకొనే సౌలభ్యం ప్రజలకు లేకుండా చేసి, భిన్నమైన వాదనలను మాత్రం వ్యాపింప చేసే అవకాశం కల్పిస్తున్నారు. గత మూడేళ్లుగా ప్రభుత్వ వ్యతిరేక వార్తా కథనాలు ప్రచురించిన పలువురు జర్నలిస్టులు, మీడియా సంస్థలపై ప్రభుత్వం విరుచుకుపడిన తీరు చూస్తున్న వారికి ఈ ప్రభుత్వం నిష్పాక్షికమైన చర్చలను గాని, భిన్నమైన అభిప్రాయాలను గాని సహించలేకపోతున్నదనే అభిప్రాయం కలుగుతుంది. ఒక రాష్ట్రంలో ముఖ్యమంత్రిని మార్చబోతున్నారని ఓ వెబ్ పోర్టల్ లో వార్త రాసిన జర్నలిస్ట్‌ను దేశద్రోహం నిబంధనల కింద అరెస్ట్ చేసిన సంఘటన జరిగింది. ఈ డాక్యుమెంటరీపై బ్రిటిష్ పార్లమెంట్‌లో జోక్యం చేసుకున్న ఆ దేశ ప్రధాని రిషి సునాక్ సహితం భారత్ తమకు మిత్ర దేశం అని చెప్పారే గాని అందులో ప్రస్తావించిన విదేశాంగ శాఖ పత్రాలు అవాస్తవాలు, అబద్ధాలు అని కొట్టిపారవేయకపోవడం గమనార్హం. ఈ డాక్యుమెంటరీ భారత దేశ ప్రతిష్ఠను లేదా ప్రధాని మోదీ ప్రతిష్ఠను దెబ్బ తీసిందని సమాచార మంత్రిత్వ శాఖ లేదా హెూం మంత్రిత్వ శాఖకు చెందిన అధికారులు ఖచ్చితంగా భావించినట్లయితే, ప్రభుత్వం బిబిసిపై చట్టపరమైన ఫిర్యాదు చేసి ఉండాలి. లేదా బ్రిటిష్ ప్రభుత్వ అధికారిక పత్రాలు తమకు ఆధారం అని బిబిసి అంటున్న దృష్ట్యా ఈ విషయమై దౌత్యమార్గాల ద్వారా ఆ ప్రభుత్వానికి అభ్యంతరాలు వ్యక్తం చేసి ఉండాలి.

కానీ అటువంటి ప్రయత్నాలు ఏమీ చేయడం లేదు. ప్రభుత్వం సోషల్ మీడియాపై ఆంక్షలు విధించిన తర్వాతనే కొన్ని విశ్వవిద్యాలయాలలో, మరికొన్ని చోట్ల ఈ డాక్యుమెంటరీని ప్రదర్శించడం ప్రారంభమైంది. ఆ విధంగా ప్రదర్శించకుండా చట్టపరమైన చర్యలు తీసుకొనే బదులు పోలీసులను ప్రయోగించి, బలప్రయోగం ద్వారా కట్టడి చేసే ప్రయత్నాలు చేయడం జరుగుతుంది. ఈ డాక్యుమెంటరీని కొన్ని ప్రభుత్వ వ్యతిరేక రాజకీయ, ప్రజా సంఘాలు ఒక ఆయుధంగా మలచుకొని, అక్కడక్కడా ఆందోళనలు జరిపే ప్రయత్నం చేస్తున్నా వాస్తవానికి ఆచరణలో 2024 ఎన్నికలలో తిరిగి 'హిందుత్వ' వాదనలను తెరపైకి తీసుకొచ్చేందుకు అధికార పక్షానికి బలమైన ఆయుధంగా మారే అవకాశం కలిగిస్తున్నట్లు మరి కొన్ని వర్గాలు ఆందోళన చెందుతున్నాయి.

# జన భాషల్లో సుప్రీం తీర్పులు!

ఈ నెల 2న ప్రారంభించిన ఇ ఎస్‌సిఆర్ (ఎలెక్ట్రానిక్ సుప్రీంకోర్టు) ప్రాజెక్టు ద్వారా 34,000 సుప్రీంకోర్టు తీర్పులను ఆన్‌లైన్‌లో వుంచారు. వీటిని అందరూ చదువుకొనే ఏర్పాటు చేశారు. దానికి కొనసాగింపుగా రిపబ్లిక్ దినోత్సవం నాడు 13 ప్రాంతీయ భాషల్లో వెయ్యికి పైగా సుప్రీంకోర్టు తీర్పులను వెబ్‌సైట్‌లో వుంచారు. ఇంత వరకు న్యాయ స్థానాలకు, న్యాయవాదుల న్యాయ జీవులకు మాత్రమే పరిమితమైన ఈ తీర్పులు ఇప్పుడు సామాన్యులకు సైతం అందుబాటులోకి వస్తున్నాయి. దేశంలోని అన్ని ప్రాంతీయ భాషల్లోకి ఇవి తర్జుమా అయితే అది మరింత సంబరమవుతుంది. అంతేకాకుండా మారుమూలల్లోని ఆదివాసీ తెగల లిపిలేని భాషల్లో కూడా వీటిని వినిపించే అవకాశం కలిగితే అదింకా ఆనందంగా వుంటుంది. ప్రస్తుతమైతే సుప్రీంకోర్టు తీర్పులు ఒడియాలో



29, మరాఠిలో 14, అసోమీలో 4, గ్యారోలో 1, కన్నడలో 17, ఖాసీలో 1, మలయాళంలో 29, నేపాలీలో 3, పంజాబీలో 4, తమిళంలో 52, తెలుగులో 28, ఉర్దూలో 3 అందుబాటులోకి వచ్చాయి.

దేశంలో ఇప్పటికీ బహుశా సుదూర భవిష్యత్తులో కూడా ఆంగ్లమే అనుసంధాన భాషగా వుంటుంది. బిజెపి ఎంతగా రుద్దాలనుకొన్నా దేశమంతటికీ ఏకైక అనుసంధాన భాష అయ్యే యోగ్యత హిందీకి లభించదు. అందుచేత బ్రిటీష్ వారసత్వంగానే కావచ్చు, న్యాయస్థానాలు ఆంగ్లంలో విచారణలు జరపడం, తీర్పులివ్వడం తప్పనిసరై కొనసాగుతోంది. ఆ తీర్పుల సంగ్రహ స్వరూపాన్ని మాత్రమే వివిధ పత్రికల వార్తల్లో మనం చదవగలుగుతున్నాం. ఆంగ్లంలోని వాటి సమగ్ర స్వరూపాన్ని చదివే అవకాశం లభించడం లేదు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) చొరవ తీసుకొని తమ తీర్పులను ప్రాంతీయ భాషల్లోకి అనువదింపజేయడం మంచి పరిణామం. సుప్రీంకోర్టులో జరిగే కేసు విచారణలను దేశమంతా చూసేలా చేయడంతో మొదలు పెట్టి ఇప్పుడు ఇన్ని ప్రాంతీయ భాషల్లోకి ఆ తీర్పులను అనువదింపజేయబడడం గొప్ప మార్పు.

అయితే ఆ అనువాదాలు ఎలా జరుగుతాయి, పిల్లిని మార్జాలం అన్నట్టు వుంటాయా లేక మూషికాన్ని ఎలుక అనేలా వుంటాయా అనేది ముఖ్యం. ఎందుకంటే బడి పిల్లల పాఠ్యాంశాలే వారికి అర్థమయ్యే తెలుగులో కాక కఠినమైన సంస్కృతాంధ్రంలో వుంటున్నాయి. ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చే నోటీసుల అనువాదాలు సైతం వారికి అర్థం కాని విచిత్రమైన తెలుగులో తర్జుమా అవుతున్నాయి. ఇటువంటి దుర్గతి సుప్రీంకోర్టు తీర్పుల అనువాదాలకు పట్టకూడదు. రాజ్యాంగానికే ప్రజలకు తెలిసే సరళ భాషల్లో అనువాదం అలభ్యంగా వుంది. ఆ సెక్షన్లు, సబ్ సెక్షన్లను ప్రజలకు అర్థమయ్యేలా అనువదించాలంటే చాలా శ్రమపడాలి. ఆంగ్లంలో వున్న తిరుగుడు అన్వయాలు ప్రాంతీయ భాషల్లోకి రావాలంటే మాటలు కాదు. సంక్లిష్ట వాక్యాలను చిన్న చిన్న, అలతి అలతి పొట్టి వాక్యాల్లో విడగొట్టి ప్రాంతీయ భాషల్లోకి అనువదిస్తేగాని పరిమితంగా చదువుకొనే దేశ మెజారిటీ ప్రజలకు అర్థం కావు. అందుచేత మొక్కుబడి అనువాదాల వల్ల ప్రయోజనం శూన్యం.

భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ఈ నెల 2 తేదీన ఢిల్లీ హైకోర్టులో ఆన్‌లైన్ ఇ ఇన్‌స్పెక్షన్ సాఫ్ట్‌వేర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ న్యాయావతారంలోని ఆంగ్లాన్ని తెలుసుకోడం 99.9 % మందికి సంపూర్ణంగా సాధ్యం కాదని అన్నారు. అందుచేత తీర్పులను ప్రాంతీయ భాషల్లోకి అనువదింపజేయడమే శరణ్యమని అభిప్రాయపడ్డారు. ఇందులో అణువంత కూడా అసత్యం లేదు. సాధారణ ప్రజల చెంతకు చేరాలన్న సుప్రీంకోర్టు అభీష్టాన్ని తప్పనిసరిగా హర్షించాలి. కాని ఈ ఒక్క చర్యతోనే దేశంలో న్యాయం కింది స్థాయి జనం వరకు చేరడం సాధ్యం కాదు. తీర్పులు సత్వరమే వెలువడడం ఒక్కటే న్యాయ వ్యవస్థకు సార్థకతను తీసుకు వస్తుంది. వాటిని ప్రాంతీయ భాషల్లోకి అనువదించడమనేది అందులో ఒక భాగం మాత్రమే. ప్రజాస్వామిక న్యాయ వ్యవస్థలో అపెల్లేట్ న్యాయానికి విశేష ప్రాముఖ్యం వున్నది.

రాజ్యాంగ విహితంగా, చట్టప్రకారం వివాదాలను పరిష్కరించేటప్పుడు ఏ దశలోనైనా పొరపాట్లు జరిగితే దానిని సరిదిద్ది ఒక్క నిర్దోషికైనా శిక్ష పడకుండా చూడడానికి అప్పీళ్ళ విధానం తోడ్పడుతున్నది. చివరికి ఉన్నత న్యాయస్థానాల్లో కూడా ఏక న్యాయమూర్తి, ఇద్దరు, ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనాలు ఆపైన మరింత విస్తృతమైన రాజ్యాంగ ధర్మాసనాలు, వాటి తీర్పులపై కూడా పునః పరిశీలించాలని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసుకొనే అవకాశాలు వుంటాయి. ఈ క్రమంలో లిటిగెంట్స్ ప్రవేశించి పదేపదే వాయిదాలు కోరడం ద్వారా న్యాయాన్ని వీలైనంత ఆలస్యం చేయడం తద్వారా వారు విశేషంగా లాభపడడం జరుగుతున్నది. దీనిని కూడా తొలగిస్తే గాని సత్వర న్యాయమనే కల నెరవేరదు.

# అనంత మహిమాన్వితుడు బీర్పూరు నారసింహుడు

## ఫిబ్రవరి 1 నుండి 12రోజులపాటు బీర్పూరు నారసింహుని బ్రహ్మోత్సవాలు





"స్వర్ణాసన పీఠాయ దండకారణ్య వాసినే, శ్రీమద్భీర్పురీశాయ శ్రీనృసింహాయ మంగళం:" రాష్ట్రం లోని సుప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన ధర్మపురి సమీపస్థ, భీర్పూర్ మండల కేంద్ర సమీప శ్రీ లక్ష్మీనర సింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 1వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఘనంగా జరుగ నున్నాయి. స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఈఓ సంకటాల శ్రీనివాస్ ఆద్వర్యంలో, ప్రజాప్రతినిధులు, అధికారులు వలసిన ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమై ఉన్నారు. భీర్పూర్ గ్రామ శివార్లలో పెద్దగుట్ట, చిన్న గుట్టలపై వెలసిన శ్రీలక్ష్మీనర సింహ స్వామి భక్తుల పాలిటి కరుణా కటాక్ష మూర్తిగా, దుష్ట శిక్షకుడుగా, శిష్ట రక్షకుడుగా పేరెన్నిక గన్నారు. పూర్వం అవుసుల ధర్మయ్య అనే అధ్యాప కుడు, తన కుమారు నితో విభేదించి, స్వామిని ఆశ్రయించాడని, ఆచార వ్యవహారాలు, సాంప్రదా యాలను తులనాడే తన కుమారున్ని కడతేర్చి పరువు కాపాడితే, కస్తూరి తిలకాన్ని స్వామికి దిద్దగలనని ధర్మయ్య మొక్కుకోగా, అదేవిధంగా జరగడంతో, వెంటనే మొక్కు తీర్చుకున్నాడనే కథ ఈ ప్రాంతంలో మిగుల ప్రచారంలో ఉంది. నేరేళ్ళ గ్రామానికి చెందిన ఒక గొల్ల బాలుడు, మేకలను మేపుతూ, ఒక రోజున చిన్నగుట్ట పైకి వెళ్ళగా, బాలుని రూపంలో వచ్చిన స్వామి తన దాహం తీర్చమని అబాలుని కోరారు. మేకలన్నింటిని గుహ లోనికి తోలుకెళ్ళి, వాటి పాలతో గొల్ల బాలుడు స్వామి దాహాన్ని తీర్చాడు. అలాగే గుట్ట దిగుతూ వెను తిరిగి చూడగా తనమంద అనూహ్యంగా పెరగడాన్ని గాంచి, అశ్చర్య చకితుడై, దానిని భగ వత్కృపగా భావించి, నేరేళ్ళ సంస్థానాధీశు నికి జరిగిన విషయం చెప్పాడట. అంతకు ముందు రోజు స్వామి తనకు కలలో కనిపించి, ఆలయ నిర్మాణానికి సహకరించ మనడాన్ని గుర్తెరిగి, ఆయన వెంటనే నమ్మనాచార్యులకు కబురు పంపాడు. ఆయన సహకారంతో, నమ్మనాచార్యులు అప్పటికే వెలసిన స్వామిని కనుగొని భక్తి శ్రద్ధలతో పూజించి, ఆలయ నిర్మాణం పూర్తి గావించడం జరిగింది. అప్పటినుండి ప్రతి ఏటా స్వామి వారి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తు న్నట్లు చెపుతారు. దేవాలయ ఉత్సవ నిర్వహణకై ఖుతుబ్ షాహీల కాలంలో మాన్యా లు ఇవ్వ బడినాయని, అయితే ఢిల్లీ సుల్తానులు, ఖుతుబ్ షాహీలపై దండెత్తి గోల్కొండను కైవసం చేసుకున్నాక, అట్టి మాన్యాలను రద్దు పరచినట్లు చెపుతారు. 1881లో నిజాం ప్రభువులు స్వామివారల పేరున ఉన్న మాన్యాలను ఆలయ ధర్మకర్తలు, ప్రధానాచా ర్యుడైన వొద్దిపర్తి రామానుజాచార్యులనుండి తిరిగి తీసుకున్నారని చారిత్రికా ధారాలున్నట్లు చెపుతారు. ఆ తర్వాత అర్చకులు తుంగూరు, భీర్పూరు, నర్సింహుల పల్లె తదితర గ్రామాల్లో భిక్షాటనచేసి ఉత్సవాలను నిర్వహించారు. అదేవిధంగా అర్షకోట పరగణా క్రింద గల గ్రామాల ప్రజలు స్వామివారి ఉత్సవాల నిర్వహణకు కానుక లను సమర్పిండం అనవాయితీగా మారింది.



-ఆర్కె సంగనభట్ల
9440595494

### వేడుకల వివరాలు

భీర్పూర్ నృసింహుని ఉత్సవ వేడుకలలో భాగంగా, ఫిబ్రవరి 1న బుధ వారం ఉదయం కలశ స్థాపన, పుణ్యాహ వాచనం, రక్షా బంధనం, పుట్టబంగారం సాయంతం 6గంటలకు గుట్టపైకి ఊరేగింపు, 2న గురు వారం సాయంత్రం ధ్వజారోహణం, ఎదుర్కోళ్ళు, 7గంటలకు స్వామి వారల కల్యాణం, 3వ తేదీ శుక్ర వారం సాయంత్రం 6గంటలకు అగ్ని ప్రతిష్టాపన, స్థాళిపాక హెూమము బలిహరణం, 4వ తేదీ శని వారం వసంతోత్సవం, ఉదయం 11గంటలకు క్షీరసాగర మథనం, 5వ తేదీ ఆది వారం ఉదయం 7గంటలకు చంద నోత్సవం, రాత్రి 6,7గంటలకు తెప్పోత్సవం, డోలోత్సవం, 6వ తేదీ సోమ వారం మద్యాహ్నం 3గంటలకు పార్వేట్ ఉత్సవం, 7 తేదీ మంగళ వారం మద్యాహ్నం 3కు వనమహెూత్సవం, 8న బుధ వారం రాత్రి 7కు వేద సదస్సు, 9న గురువారం ఉదయా త్పూర్వం 4గంటలకు దోపుకథ, 10న శుక్ర వారం





మద్యాహ్నం 3గంట లకు మహా పూర్ణాహుతి, సాయం త్రం 4గంటలకు రథోత్సవం, రాత్రి 7గంటలకు నాగబలి, చక్ర తీర్థం, 11న శని వారం రాత్రి 7 గంటలకు ఏకాంతోత్సవం, 12న ఆది వారం ఉదయం 10 గంటలకు స్వపన తిరు మంజనం, పవిత్రో త్సవం, ప్రధాన కార్యక్రమా లను నిర్వహిస్తున్నారు.

దేవస్థానం నిర్వహణాధికారి ఈఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, దేవస్థానం చైర్మన్ నేరెళ్ల సుమన్ నేతృత్వంలోని ధర్మకర్తలు, సర్పంచ్ గర్షకుర్తి శిల్ప రమేశ్, ఎంపీపీ మసర్తి రమేశ్, అర్చకులు, సిబ్బంది బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించే కార్యక్రమాలలో నిమగ్నమైనారు.

# జాతీయ వార్తలు



## నేను ఇప్పుడు చనిపోతాను కానీ బీజేపీతో పొత్తు పెట్టుకోను

-నితీశ్ కుమార్

**పాట్నాజనవరి 31 (ప్రజా మంటలు):** బీహార్ సీఎం నితీశ్ కుమార్ మళ్లీ బీజేపీతో పొత్తు పెట్టుకుంటారన్న చర్చలకు తెరపడింది. బీహార్‌లో అధికార జేడీయూలో కొనసాగుతున్న ఉత్కంఠత నేపథ్యంలో బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఇప్పుడు చచ్చిపోతాను కానీ బీజేపీతో పొత్తు పెట్టుకోనని. మేము అటల్‌జీని నమ్మే ప్రజలమని నితీష్ కుమార్ అన్నారు. మేము బిజెపి మద్దతును విడిచిపెట్టాము, కాని వారు బలవంతంగా మా వెనుకకు వచ్చారని, 2020లో నేను ముఖ్యమంత్రిని కావాలను కోలేదని ఆయన తెలిపారు. ఈసారి ఎన్నికలు జరగనివ్వండి, ఎవరికి ఎన్ని సీట్లు వస్తాయో అందరికీ తెలిసిపోతుందని నితీష్ కుమార్ అన్నారు. జెడి(యు) పార్లమెంటరీ బోర్డు ప్రెసిడెంట్ ఉపేంద్ర కుష్వాహ సాధారణ తనిఖీ కోసం ఎయిమ్స్‌లోకి ప్రవేశించినప్పుడు, ముగ్గురు బిజెపి నాయకులు ఆయనను కలవడానికి వచ్చారు. అప్పటి నుండి రాజకీయ ఊహాగానాలు వేడెక్కాయి.

## దుబాయ్ నుంచి ముంబైకి 3 కోట్ల విలువైన బంగారాన్ని స్మగ్లింగ్ చేసిన తండ్రీ కొడుకుల అరెస్ట్

**ముంబై జనవరి 31 (ప్రజా మంటలు):** దుబాయ్ నుంచి ముంబైకి రూ.3 కోట్ల విలువైన బంగారాన్ని అక్రమంగా తరలిస్తున్న తండ్రీ,కొడుకులను కస్టమ్స్ ఎయిర్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఏఐయూ) ముంబాయి అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు చేసింది. ఏఐయూ అరెస్టు చేసిన తండ్రీకొడుకులను మికైలోవ్ ఫైగ్ (65), మికైలోవ్ హుస్సేన్ (32)గా గుర్తించారు. వీరిద్దరూ అజర్‌బైజాన్ పాస్‌పోర్ట్‌లను కలిగి ఉన్నారు. అధికారి తెలిపిన వివరాల ప్రకారం, విమానంలో తండ్రీకొడుకులు దుబాయ్ నుంచి ముంబై చేరుకున్నారు. అనుమానం రావడంతో విమానాశ్రయంలో వారి లగేజీని సోదా చేశారు. అతని వద్ద నుంచి సుమారు మూడు కోట్ల రూపాయల విలువైన బంగారం స్వాధీనం చేసుకున్నారు.



## చీటింగ్ కేసులో నటి శిల్పా శెట్టి, షమితా శెట్టిలకు కోర్టు రిలీఫ్

**ముంబై జనవరి 31 (ప్రజా మంటలు):** ఓ వైపు రూ.21 లక్షల చీటింగ్ కేసులో సినీ నటి శిల్పాశెట్టి, ఆమె సోదరి షమితాశెట్టిపై జూలై 2015 నాటి, మోసం కేసు నడుస్తోంది ఇందులో శిల్పా శెట్టికి మాత్రం కోర్టు కేసును నుండివిడుదల చేసి, తల్లిపై మాత్రమే కేసు నడపలని ప్రతివాదులనకు సూచించింది. కేసు విషయానికొస్తే, ఫర్హాద్ అమరా అనే ఆటోమొబైల్ ఏజెన్సీ యజమాని, తాను శిల్పాశెట్టి తండ్రికి సహాయం చేశానని పేర్కొన్నాడు. అంతే కాదు శిల్పాశెట్టి తండ్రి సురేంద్ర శెట్టిపై ఆరోపణలు చేస్తూ.. తన ఇద్దరు కూతుళ్లు, భార్యతో కలిసి ఓ కంపెనీని ప్రారంభించారని, నటి శిల్పాశెట్టి తన తండ్రికి ఇచ్చిన అప్పును తిరిగి ఇవ్వడం లేదని అమరా అనే ఆటోమొబైల్ ఏజెన్సీ యజమాని ఆరోపించారు. ఈ కేసును నటి ముంబై సెషన్స్ కోర్టులో సవాలు చేసింది. ఆ సమయంలో శిల్పా, షమిత కంపెనీలో భాగస్వాములుగా ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు సమర్పించలేదని సెషన్స్ కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. మరోవైపు సురేంద్ర, సునంద భాగస్వాములని కోర్టు కూడా అంగీకరించింది. కాబట్టి ఈ కేసులో శిల్పాశెట్టి తల్లి సునందపై విచారణ కొనసాగుతుంది.



## పేద విద్యార్థులకు సాయం లభించడం అభినందనీయం

### జగిత్యాల కలెక్టర్ రవి గుగులోత్

**ధర్మపురి జనవృ 31 (ప్రజా మంటలు):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఫేస్ బుక్ మిత్రులు సైకిళ్ల పంపిణీకి సాయం చేయడం అభినందనీయమని జగిత్యాల



జిల్లా కలెక్టర్ రవి గుగులోత్ అన్నారు.ధర్మపురి, సారంగాపూర్, వెల్గటూర్ మండలాలకు చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ కోసం సాయం అందించాలని ధర్మపురి కి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ భావించారు. ఇందుకు సంబంధించి జనవరి 4 న ఫేస్ బుక్ లో పోస్ట్ చేసి సైకిల్ స్టోర్ నిర్వాహకులబ్యాంకు ఖాతాను పొందు పరిచారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలు,హైదరాబాద్, కర్ణాటక చెందిన బళ్లారి మిత్రులు స్పందించి రూ. 2 02000 సాయం అందించారు. వాటితో రమేష్ 42 సైకిళ్ళ కొనుగోలు చేయగా, ధర్మపురిలోని న్యూ టీటీడీ కళ్యాణ పంటపంలో మంగళవారం కలెక్టర్ చేతుల మీదుగా వాటిని పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని , పేదరికం చదువుకు అడ్డు రాకూడదని అన్నారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన సాయం చేయాలని, విద్య ఉన్నవారు విద్యాదానం, డబ్బున్న వారు ఆర్థిక సాయం, తమ వద్ద ఉన్నది ఏదైనా ఇతరులకు పంచాలని సూచించారు. సాయం పొందిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకొని ఇతరులకు సాయం చేసే స్థితికి రావాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారు చదువుతున్న పాఠశాలల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు.

అనంతరం రమేష్ అధికారులతో కలిసి కలెక్టర్ ను సన్మానించారు. కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటేష్, దేవస్థానం ఈవో శ్రీనివాస్ , ఎస్సై కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ల నిర్లక్షంతో గర్భస్థ శిశువుల మరణం

**కోరుట్ల జనవరి 31 (ప్రజా మంటలు):** కోరుట్ల పట్టణం లోని ఓ ప్రైవేట్ హాస్పటల్‌లో నిజంపురకు చెందిన 6 నెలల గర్భవతి సహిస్త పర్వీన్‌కు డాక్టర్‌ల నిర్లక్ష్యం వల్ల ఇద్దరు శిశువులు గర్భంలో మృతి చెందడంతో ఆసుపత్రి వద్ద కుటుంబ సభ్యుల ఆందోళన.



## హైదరాబాద్ కేంద్రంగా శాండోస్ విస్తరణ

### మంత్రి కెటిఆర్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్,జనవరి31:** ఫార్మా, గ్లోబల్ క్యాపబిలిటీ క్యాంపస్ కేంద్రం రంగంలో హైదరాబాద్ తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసేలా మరో లైఫ్ సైన్సెస్ దిగ్గజ కంపెనీ శాండోస్ తన గ్లోబల్ క్యాపబిలిటీ కేంద్రాన్ని హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ కేంద్రం ద్వారా కంపెనీ ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న తన



కార్యకలాపాలకు నాలెడ్జ్ సర్వీసెస్‌ని అందించనున్నట్లు తెలిపింది. ఈ గ్లోబల్ క్యాపబిలిటీ కేంద్రంలో తొలుత 800 మంది ఉద్యోగులు పనిచేస్తారని, తర్వాత దశలవారీగా వీరి సంఖ్యను 1800కు పెంచనున్నట్లు సంస్థ తెలిపింది. శాండోస్ కంపెనీ సీఈవో రిచర్డ్ సెయ్ నోర్ ప్రతినిధి బృందం మంత్రి కేటీఆర్‌తో ప్రగతిభవన్‌లో సమావేశమై ఈ మేరకు తమ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ ఏర్పాటును ప్రకటించింది. ఈ సందర్భంగా శాండోస్ కంపెనీ ఇప్పటికే జీనోమ్ వ్యాలీలో ఉన్న తన అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కేంద్రంను మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపింది. తమ సంస్థ రానున్న రోజుల్లో ఆటోమేషన్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే ప్రపంచ స్థాయి లాబోరేటరీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. హైదరాబాద్ కేంద్రంగా శాండోస్ కంపెనీ తన గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేయడం పట్ల మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో ఉన్న వ్యాపార అనుకూలత, అద్భుతమైన మానవ వనరుల ఆధారంగా లైఫ్ సైన్సెస్ రంగం మరింతగా వృద్ధి సాధిస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసిన మంత్రి కేటీఆర్, శాండోస్ కంపెనీ నిర్ణయాన్ని స్వాగతించారు.

హైదరాబాద్ నగరంలోనే ఇప్పటికే ప్రపంచ దిగ్గజ సంస్థ నోవార్టిస్ తన రెండవ అతిపెద్ద కార్యాలయాన్ని హైదరాబాద్‌లో కలిగి ఉందని, ఇదే స్థాయిలో శాండోస్ కంపెనీ కూడా హైదరాబాద్ నగరంలో తన కార్యకలాపాలను విస్తరిస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం లైఫ్ సైన్సెస్ పరిశ్రమకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని, ఆ పరిశ్రమ అభివృద్ధి కోసం చేపడుతున్న భవిష్యత్తు ప్రణాళికల పైన కంపెనీ ప్రతినిధి బృందానికి మంత్రి కేటీఆర్ పలు వివరాలు అందజేశారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న హైదరాబాద్ ఫార్మా సిటీ గురించి వివరాలు అందజేసిన కేటీఆర్, శాండోస్ లాంటి కంపెనీకి ఫార్మాసిటీ అద్భుతమైన పెట్టుబడి గమ్యస్థానంగా ఉంటుందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ ఫార్మాసిటీలో తమ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కంపెనీకి విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ నగరంలో తమ గ్లోబల్ క్యాపబిలిటీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రతినిధి బృందం, హైదరాబాద్ నగరంలో ఉన్న లైఫ్ సైన్సెస్ అనుకూల అంశాలే ఇందుకు ప్రధాన కారణమని తెలిపింది. ఇప్పటికే తమ గ్రూప్ సంస్థ నోవార్టిస్ హైదరాబాద్ కేంద్రంగా భారీ ఎత్తున కార్యకలా పాలను నిర్వహిస్తున్నదని, తద్వారా ప్రపంచ వ్యాప్తంగా ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకువచ్చే పరిశోధనలను ఇక్కడి నుంచి నిర్వహిస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. ఇప్పటికే తమ సంస్థ వెయ్యికి పైగా మాలిక్యుల్స్ ని కలిగి ఉన్నదని, దాదాపు పది బిలియన్ డాలర్ల ఆదాయాన్ని అర్జిస్తున్నదని, హైదరాబాద్ కేంద్రంగా తమ కంపెనీ విస్తరణ, తమ భవిష్యత్తు ప్రణాళికలకు అనుకూలంగా ఉంటుందన్న ఆశాభావాన్ని కంపెనీ ప్రతినిధి బృందం వ్యక్తం చేసింది. తమ కంపెనీ కార్యకలాపాలకు భవిష్యత్తు ప్రణాళికలకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యంగా మంత్రి కేటీఆర్ అందిస్తున్న సహాయ సహకారాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపింది.




## గుజరాత్ జూనియర్ క్లర్క్ పరీక్ష మరో 100 రోజుల తర్వాత

**గాంధీనగర్ జనవరి 31 (ప్రజా మంటలు):** గత అధివారం జరగాల్సిన పంచాయతీ శాఖ జూనియర్ క్లర్క్ పరీక్షను మరో 100 రోజుల తరువాత నిర్వహించనున్నట్లు తెలుస్తుంది. పేపర్ ఒక్ యువకుడి నుంచి ప్రశ్నపత్రం కాపీని పోలీసులు స్వాధీనం చేసుకొని విచారించగా, పేపర్ లీక్ అయినట్లు వెల్లడికాడ ఆ పరీక్షను వాయిదా వేశారు. 9 లక్షల మందికి పైగా అభ్యర్థులు పరీక్ష రాయాల్సినా పరీక్షకు సంబందించిన ప్రశ్నపత్రాలు హైదారాబాద్ నుండి బయటకు వచ్చినట్లు, అక్కడ కొంత మండి నిందితులను అరెస్టు చేసి గాంధీనగర్‌కు తెచ్చినట్లు తెలుస్తుంది.

## కాలిఫోర్నియాలో కాల్పులు

### 3 మంది మృతి, 4 మందికి గాయాలు

**వాషింగ్టన్ జనవరి 31 (ప్రజా మంటలు):** అమెరికాలోని కాలిఫోర్నియా లోని లాస్ ఏంజెల్స్ నగరంలోని ఓ అద్దె జరిగిన కాల్పుల్లో ముగ్గురు మరణించగా, మరో నలుగురు గాయపడ్డారు. బెవర్లీ క్రెస్ట్ ప్రాంతంలో



మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో కాల్పులు జరిగినట్లు తెలుస్తుంది. కాలిఫోర్నియాలో ఈ నెలలో కాల్పుల ఘటన ఇది ఆరోసారి. నలుగురిలో ఇద్దరిని ప్రైవేట్ వాహనాల్లో ఆసుపత్రికి తరలించామని, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని, ఇద్దరి పరిస్థితి నిలకడగా ఉందని పోలీసు అధికారి బౌరిహాన్ తెలిపారు.

## ద్వారకలో ఆవుల ఆసుపత్రి, గోశాల ప్రారంభం

**ద్వారక జనవరి 31 (ప్రజా మంటలు):** గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్, జబ్బుపడిన, ప్రమాదాలకు గురయ్యే ఆవుల ప్రయోజనాల కోసం ద్వారకలోని భతన్ చౌక్ ప్రాంతంలో శ్రీద్వారకాధీష్ ఆవు



హాస్పిటల్ మరియు గౌశాల ట్రస్ట్ ను వర్చ్యువల్‌గా ప్రారంభించారు. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ మాట్లాడుతూ, 'ఆవులను మరింత ఉపయోగ కరంగా, విలువైనదిగా చేయడానికి కృషి చేయాలి. ఆడ దూడలను ఉత్పత్తి చేయడానికి లింగ-క్రమబద్ధీకరించబడిన వీర్యం సాంకేతికతను అవలంబించవలసి ఉంటుందని, దేశవాళీ ఆవులు అనివార్యమైనందున ఎక్కువ మంది రైతులు సహజ వ్యవసాయ పద్ధతులను అవలంబించచాలని అన్నారు.

## కాంగ్రెస్ సేవాదల్ జిల్లా ఆర్గనైజర్‌గా అందె మారుతి

**జగిత్యాల జనవరి 31 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ సేవాదల్ జగిత్యాల జిల్లా ఆర్గనైజర్ గా మెట్ పెల్లికి చెందిన అందే మారుతి బాపూజిని నియమిస్తూ టి.పి.సి. సేవాదల్ రాష్ట్ర చీఫ్ ఆర్గనైజర్ సుబ్రమణ్య ప్రసాద్ పొన్నాడ నియామక ఉత్తర్వులు జారీచేశారు. మంగళవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో విడుదల చేసిన ప్రకటనలో కాంగ్రెస్ సేవాదల్ జిల్లా మారుతి మాట్లాడుతూ.... సేవాదల్ జిల్లా ఆర్గనైజర్ గా నియమించారని ఇప్పటి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సుబ్రమణ్య ప్రసాద్ సూచించారన్నారు. తన నియామకానికి కృషి చేసిన ఉత్తర తెలంగాణ సేవాదల్ ఆర్గనైజర్ ముస్తాక్ అహ్మద్ , ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, జివ్వాడి కృష్ణారావు లకు ఈ సందర్భంగా అందే మారుతి కృతజ్ఞతలు తెలిపారు.



## ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికి సహజమే

**ఆర్‌డిఓ మాధురి**

**జగిత్యాల జనవరి 31 (ప్రజామంటలు):** జీవిత కాలం ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి తన సేవలను ప్రజలకు అందించిన ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ తప్పనిసరి అని జగిత్యాల ఆర్డీవో మాధురి అన్నారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో పనిచేసిన నాల్గవ తరగతి ఉద్యోగి సిరికొండ శంకర్ రిటైర్మెంట్ కార్యక్రమాన్ని తోటి




ఉద్యోగులు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆర్డీవో మాధురి మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన నుంచి నిర్ణిత 58 ఏండ్ల కాలం పాటు పనిచేసిన ప్రభుత్వ ఉద్యోగికి రిటైర్మెంట్ సదుపాయం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మిగతా జీవితాన్ని ఆనందంగా కుటుంబీకులతో గడిపేలా అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రతి ఉద్యోగి తన సర్వీసు కాలంలో ప్రజలకు చేసిన సేవలను ప్రజలు ఎప్పటికి మరిచిపోరని చిరస్థాయిగా గుర్తుంచుకొంటారన్నారు. ఉద్యోగ కాలంలో చేసిన సేవలే మనకు శ్రీరామ రక్షలా కాపాడుతాయన్నారు. ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికి సహజమేనని తన సేవలను అందించిన శంకర్ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ ఉద్యోగులు, అర్భన్, రూరల్ తహసీల్దార్ రవీందర్, నవీన్, టి.ఎం.జి.వో. నాయకులు వకిల్, పెన్షనర్ల సంఘం నాయకులు అశోక్ కుమార్, ఆర్డీవో కార్యాలయ ఉద్యోగులు నీతూ, సంతోష్, రామ్మూర్తి తోపాటు పలువురు ఉద్యోగులు, వివిధ మండలాల ఉద్యోగులు పాల్గొని శంకర్ దంపతులను ఘనంగా సన్మానించారు.


## కేంద్ర బడ్జెట్ లో అనాధలకు నిధులు కేటాయించండి

**అలాగే ప్రత్యేక మంత్రిత్వ శాఖ కూడా**

**ఫైనాన్స్ మినిస్టర్ నిర్మలా సీతారామన్ కు ట్విట్టర్ లో వినతి**

**పద్మారావునగర్ స్కై ఫౌండేషన్**

**సికింద్రాబాద్ జనవరి 31 (ప్రజామంటలు):** స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా రోడ్ల పక్కన ఫుట్ పాత్ లపై అనాధలు, అభాగ్యులు ఇంకా దుర్భర జీవితం గడపడం బాధకరమని పద్మారావునగర్ కు చెందిన స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్ పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ లో అనాధలు, అభాగ్యుల సంక్షేమం, ఉపాధి గురించి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ, ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఆయన మంగళవారం సెంట్రల్ ఫైనాన్స్ మినిస్టర్ నిర్మలా సీతారామన్ కు ట్విట్టర్, మెయిల్ ద్వారా పంపిన లేఖ లో విజ్ఞప్తి చేశారు. చలికి వణుకుతూ, ఎండకు ఎండుతూ, వానకు నానుతూ.. రోడ్డు ఫుట్ పాత్ లపై నివసిస్తున్న అనాధలు, సంచార జాతులపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టి, వారికి శాశ్వత ఆవాసం, ఉపాధి కల్పించాలని కోరారు. దీనివలన దేశంలో రోడ్లపై బెగ్గర్స్ కనిపించరని, దీనివలన దేశం బెగ్గర్స్ ఫ్రీ కంట్రీగా మారి, అభివృద్ధి చెందిన దేశాల సరసన చేరుతుందన్నారు. అలాగే అనాధలకు ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు.








జగిత్యాల రూరల్ మండలం తక్కలపెల్లి గ్రామంలో మైలారం మల్లన్న పట్నాల కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన డా. భోగ శ్రావణి ప్రవీణ్. పాల్గొన్న ఒగ్గు కళాకారులు, భక్తులు గ్రామస్థులు తదితరులు

## కేంద్ర బడ్జెట్ పెన్షనర్లకు బాసటగా ఉండాలి

**ఆదాయపు పన్ను మినహాయింపుకు పెన్షనర్ల డిమాండ్**

**జగిత్యాల జనవరి 31 (ప్రజామంటలు):** 2023-24కేంద్ర బడ్జెట్ 2023 ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్ధికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశ పెట్టనున్న0దున ఆ బడ్జెట్ పై పెన్షనర్లు, ఉద్యోగులు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పెన్షనర్లు తమను కరుణించి ఆదాయపు పన్ను నుంచి మినహాయిస్తారా? అంటూ ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు . గత ఆరు ఏళ్లుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాల్లో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు కోరుతూ ప్రధాన మంత్రి కి పోస్ట్ కార్డులు పంపుతున్నారు. కలెక్టర్,ఆర్డీవో కార్యాలయాల ఎదుట ధర్నాలు చేస్తున్నారు.ప్రతి ఏటా ఫిబ్రవరి చివరి వారంలో గత ఆరేళ్లుగా తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య పిలుపు మేరకు జగిత్యాల జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా పెన్షనర్లు ఢిల్లీ వెళ్లి జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేస్తున్నారు. పెన్షనర్స్ జేఏసీ కేంద్ర చైర్మన్ గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో ఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రికి, ఎంపీలకు వినతిపత్రాలు సమర్పిస్తున్నారు. ఈసారి ఎన్నికలు ముందటి పూర్తి స్థాయి బడ్జెట్ కావడంతో ఏమైనా ఊరట లభిస్తుందేమోనని భావిస్తున్నారు. ఇప్పుడుకూడా తమ ఆశలు వమ్ము చేస్తే మళ్ళి మార్చి మొదటి వారంలో ధర్నాలు ,వినతిపత్రాలు అందజేసి, అలాగే ప్రధాన మంత్రికి పోస్ట్ కార్డులు పంపుతూ డిమాండ్ చేస్తామని అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్, కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ప్రకాష్, కరుణ, అశోక్ రావు, సత్యనారాయణ, పబ్బా శివానందం, రాజ్ మోహన్, సైఫోద్దిన్, లక్ష్మీనారాయణ, జిల్లా, డివిజన్, మండల యూనిట్ల ప్రతినిధులు మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ప్రకటించారు. క్షేత్ర స్థాయిలో పెన్షనర్లపై భారం,వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని గౌరవ భృతి గా ఇస్తున్న ప్రతి నెలా ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ పై ఆదాయపు పన్ను మినహాయింపు చేయాలని కోరుతున్నారు.



ఆదాయపు పన్ను నుంచి పెన్షనర్లను మినహాయించాలి.
హరి ఆశోక్ కుమార్
రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు,
తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్, జగిత్యాల జిల్లా

ఏదైనా సర్వీస్ చేయడానికి విధులు నిర్వర్తిస్తూ పొందే ఆదాయం పై పన్ను విధింపు సబబే.కానీ రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రతి నెలా ప్రభుత్వం ఇచ్చే గౌరవ భృతి పెన్షన్ పై ఆదాయపు పన్ను విధించడం సరి కాదు. ఉద్యోగులకు సైతం ఆదాయపు పన్ను పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలని మాజీ టీ ఉద్యోగుల జేఏసీ నేతగా కేంద్రాన్ని కోరుతున్నాము. ఈ 2023-2024 సంవత్సరం బడ్జెట్ లో నైనా కేంద్రం కరుణించి పెన్షనర్లని ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు చెయ్యాలని, చేసే వరకు మా ఉద్యమాలు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతాయన్నారు.

## మహిళలు, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ పొందండి

**రాష్ట్ర మంత్రి తలసాని**

**సికింద్రాబాద్ జనవరి 31 (ప్రజామంటలు):** తమకు ఆసక్తి ఉన్న విభాగంలో శిక్షణ పొంది, మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం బన్సీలాల్ పేట డివిజన్ సీ క్లాస్ కమిటీ హాల్ లో మహిళలకు కంప్యూటర్, బ్యూటిషన్, మగ్గం వర్క్ లలో ఉచితంగా శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇలాంటి ఉచిత శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ఆసక్తి కలిగిన వృత్తి లో శిక్షణ పొందాలని, తద్వారా స్వయం ఉపాధి పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను మెరుగు పరచుకోవడం ద్వారా ఆర్థికాభి వృద్ధిని సాధించగలుగుతారని, మీ కుటుంబాలు కూడా అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉంటుందని తెలిపారు. పేద ప్రజలు ఉండే ప్రాంతాల వద్దకే వచ్చి ఉచితంగా వివిధ వృత్తులలో శిక్షణ ఇచ్చేందుకు కృషి చేస్తున్న ఎస్ఆర్డీ సంస్థ నిర్వహకులను మంత్రి అభినందించారు. శిక్షణ పూర్తిచేసుకున్న వారికి సర్టిఫికేట్ ల ను అందజేయడంతో పాటు ఉపాధి అవకాశాలను కూడా ఆయా రంగాలలో కల్పించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం కూడా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తుందని చెప్పారు. సబ్సిడీ పై రుణాలను అందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడంతో పాటు




భోజనం సౌకర్యం, పాఠ్య పుస్తకములు అందిస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్ళద్దాలను అందజేయడం జరుగుతుందని చెప్పారు. కంటి వెలుగు కేంద్రాలకు వెళ్ళి పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, స్థానిక నాయకులు ఉన్నారు.

## మండలంలో అక్రమ ఇసుక దందా

**చోద్యం చూస్తున్న అధికారులు**

**భీమదేవరపల్లి జనవరి 31 (ప్రజామంటలు):** మండలంలో అక్రమ ఇసుక దందా చేస్తున్న ఇసుక కాసురులను అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు చర్చించు కుంటున్నారు. మండలంలోని కొత్తకొండ గ్రామానికి సరిహద్దున ఉన్న యెల్లమ్మ వాగులోని ఇసుకను వాల్టా చట్టానికి విరుద్దంగా, అక్రమ ఇసుక దందా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని గ్రామపంచాయతీలో పెట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రైతులకు బావులలో నీళ్లు ఎల్లకుండా చేస్తూ అక్రమ ఇసుక దందా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కొత్తకొండ గ్రామపంచాయతీలో పెట్టామన్నారు. ట్రాక్టర్లు విషయంపై తహసిల్దార్ కు, ఎస్ఐలకు వాట్సాప్ ద్వారా సందేశాన్ని పంపినట్లు అన్నారు. గతం నుండి యెల్లమ్మ వాగులోని ఇసుకను కొందరు వ్యక్తులు అక్రమ దందా దొంగతనంగా అమ్ముకొంటూ లక్షలు గడిస్తున్నారు. యెల్లమ్మ వాగు పకృతి పరంగా కొన్ని వందల సంవత్సరంల నుండి ఏర్పడి సుమారు 6 గ్రామాల ప్రజలను, రైతులను. కాపాడుతుంది. కొత్తకొండ ఎల్లమ్మ వాగు నుండే కాకుండా ముల్కనూర్ నుండి ఉదయం 4 గంటలకే పలు ట్రాక్టర్ల ద్వారా కొత్తకొండ గ్రామానికి కాకుండా చుట్టుపక్కల పలు గ్రామాలకు ముల్కనూర్ నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు అన్నారు .దొంగతనంగా అమ్ముకొనేసరికి రైతులకు పంటపొలాలకు బావుల లలో నీరు




వెళ్లక ఇబ్బందుల పాలఅవుతున్నారు. ఇక నుండి ఎంత టి వారైనా ఆక్రమదంద కొనసాగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కొత్తకొండ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఇబ్రహీంపట్నం మండలం మూలా రాంపూర్ గ్రామానికి చెందిన కనుగంటి సురేష్ వారి ఆవు తోటలో ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో మృతి చెందింది. ఆవు యొక్క విలువ 60 వేల వరకు ఉంటుందని దీనికి నష్టపరిహారము ఇప్పియగలరని కోరుతున్న సురేష్



## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం సభ్యులు

**జగిత్యాల జనవరి 31 (ప్రజామంటలు):** వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని,పదోన్నతులు విషయంలో వ్యాయామ ఉపాధ్యాయుల గురించి



ప్రత్యేకంగా ఆలోచన చేసేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కి వినతి పత్రాన్ని అందజేసిన జగిత్యాల జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం సభ్యులు. ఈ విషయం పట్ల ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినందుకు వారు హర్షాన్ని వ్యక్తం చేశారు.

## గాంధీని సందర్శించిన టీఎస్ఎమ్ఎస్ఐడీసీ చైర్మన్

**సికింద్రాబాద్ జనవరి 31 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిని మంగళవారం తెలంగాణ మెడికల్ సర్వీసెస్ మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ( టీ.ఎస్.ఎమ్.ఎస్.ఐ.డీ.సీ) చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్ అధికారులతో కలసి సందర్శించారు. గాంధీ ఆసుపత్రి



8వ ఫ్లోర్ లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న లివర్ ట్రాన్స్ప్లాంటేషన్ విభాగం పనులను పరిశీలించారు. అలాగే ఆసుపత్రి ఆవరణలో నిర్మిస్తున్న ఎంసీహెచ్ భవనం, డైట్ క్యాంటీన్ భవన నిర్మాణ పనులను పర్యవేక్షించి, పనుల పురోగతి గురించి ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరగా చేసి, భవనాలను వినియోగంలోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజారావు, డిప్యూటి సూపరింటెండెంట్ ప్రొ. నర్సింహారావు నేత, ఆర్ఎంవో లు డా. జయకృష్ణ, డా. రాము, ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ శ్రీనివాసరావు, డీఈఈ దుర్గాప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వేంద్రియానాం నయనం ప్రధానం

**ఎంపీడీవో లంకపల్లి భాస్కర్**

**భీమదేవరపల్లి జనవరి31 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో గంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కేంద్రాన్ని బుధవారం ఎంపీడీవో లంకపల్లి భాస్కర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%గా%. పంచ ఇంద్రియాలలో కన్ను ప్రధానమైనదని ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంధత్వ రహిత గ్రామాలుగా పిహెచ్సి పరిధిలోని అన్ని గ్రామాలు మారాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సర్పంచ్ నల్లగోని రాజు, ఎంపీఓ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి గుడికందుల మధు, ఆస్పత్రి సిబ్బంది కే. ఎల్. ఎన్. స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గుళ్లో దొంగలు పడ్డారు

**అర్ధరాత్రి బాబా గుడిలో చోరీ హుండీ కొల్లగొట్టిన దొంగలు**

**భీమదేవరపల్లి జనవరి 31 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని కొత్తపెల్లి గ్రామంలోని సాయిబాబా గుడిలో రాత్రి ఆలయ అర్చకులు విధిగా తాళం వేసి వెళ్లారు. అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు లోపలికి వెళ్లి 4 హుండీలు ఎత్తుకొని వెళ్లారు. హుండీలను బయటకు తీసుకెళ్లి గుడి




సమీపంలోని ఓ తోటలో రాడ్లతో ఉండిన పగలగొట్టి అందులోని నగదు అపహరించి అక్కడి హుండీలు వదిలేసి వెళ్లారు. అంతేగాక సాయిబాబా చేతికి ఉన్న వెండి కంకణాన్ని కూడా దొంగిలించారు. ఉదయం స్థానికులు, ఆలయ అర్చకులు గమనించి పాలకవర్గానికి సమాచారం అందించారు. ఆలయ పాలకవర్గం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఎస్సై ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## "ఎల్టా" ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి
# స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీలు

**జగిత్యాల జనవరి 31 (ప్రజామంటలు):** ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి స్పెల్ విజార్డ్ మరియు స్టోరీ టెల్లింగ్ పోటీలను




స్థానిక ఓల్డ్ హై స్కూల్ నందు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు చరణ్ తేజ్, వైష్ణిక స్టోరీ టెల్లింగ్ విభాగంలో అలాగే ప్రణయ్, రష్మిత స్పెల్ విజార్డ్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఎల్టా అధ్యక్షులు రాజ శేఖర్, ప్రధాన కార్యదర్శి దరందీప్ పాటిల్, వైస్ ప్రెసిడెంట్ శరత్ బాబు, ప్రేమలత ఇతర ఆంగ్ల ఉపాధ్యాయులు పల్లె హరి కృష్ణ, మురళీ కృష్ణ,జగన్, బాసిత్, రాజేందర్, శ్రీనివాస్, ఇష్ఫాక్ అలి, రవీందర్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండ సబ్ స్టేషన్ పరిధిలో
# ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు


**భీమదేవరపల్లి జనవరి 31 (ప్రజామంటలు):** కొత్తకొండ సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు కొత్తకొండ ఏఈ శిరీష్ కుమార్ తెలిపారు. మంగళవారం ఏఈ విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని



కొత్తకొండ సబ్ స్టేషన్ పరిధిలో గల రైతులకు రబి సీజన్లో పంటలకు ఎక్కువ విద్యుత్తు వినియోగం జరుగుతున్న నేపథ్యంలో కోతలను నియంత్రించే క్రమంలో భాగంగా రైతులకు పిటిఆర్ పవర్ ట్రాన్స్ఫార్మర్ డిఈ సామియా నాయక్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు ఏడిఈ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఏడిఈ మాట్లాడుతూ, కొత్తకొండ పరిధిలోనీ వ్యవసాయ రంగానికి పోలాలకు, విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రైతుల కోరిక మేరకు 5 ఏంవిఏ పీటీఆర్ ను తీసివేసి 8 ఏంవిఏ పీటీఆర్ ను సబ్ స్టేషన్ లో అమర్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది సబ్ ఇంజనీర్ రఘు, లైన్ ఇన్స్పెక్టర్ సామ్యల్, లైన్మెన్ వెంకట్ రెడ్డి, జేఎల్ఎంలు రామకృష్ణ, అరవింద్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి మీద కేంద్రం
# ఏమి చెప్పబోతోంది...?

అమరావతి రాజధాని వివాదం ఇపుడు సుప్రీం కోర్టుకు చేరింది. దాని మీద ఈ రోజు జరగాల్సిన విచారణ జరగలేదు. అయితే ఈ అంశం మీద ఎపుడు విచారణ జరుగుతుంది అన్నదాని మీద ఇంకా స్పష్టత లేదు. అమరావతి రాజధాని కేసు విషయంలో ఇప్పటికే అనేక పిటిషన్లు దాఖలు అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ లో అయితే రాజధాని మీద నిర్ణయాధికారం ప్రభుత్వానికి ఉందా లేదా అన్న అంశాన్ని సవాల్ చేస్తూ పేర్కొంది. ఇక ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు 261 మంది ప్రతివాదులకు నోటీసులు పంపించింది. అందులో కేంద్ర ప్రభుత్వం కూడా ఉంది. అమరావతి రాజధాని ఏపీకి ఏకైక రాజధాని అని ఒక్క వైసీపీ తప్ప




అన్ని పార్టీలు జై కొడుతున్నాయి. ఇక ఏపీలో బీజేపీ అమరావతియే మన రాజధాని అని అంటోంది. అదే సమయంలో కేంద్రం తన వైఖరి ఏంటి అన్నది చెప్పాల్సి ఉంది. అది సుప్రీం కోర్టు విచారణలో అతి కీలకం అని అంటున్నారు. కేంద్ర పెద్దలు మంత్రులు ఇతర నాయకులు అయితే రాజధాని అన్నది రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకోవచ్చునని అది తమ పరిధిలో లేని అంశం అని చాలా సార్లు చెప్పారు. అయితే దాన్ని అవిడవిట్ రూపంలో కేంద్రం కనుక సుప్రీం కోర్టుకు సమర్పిస్తే అపుడు వేరేలా వ్యవహారం ఉంటుంది అని అంటున్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం విషయం తీసుకుంటే రాజధాని విషయం సహా పాలనా సంబంధమైన వ్యవహారాలలో తమకు ఉన్న అధికారాలను సవాల్ చేసే విధంగా హై కోర్టు తీర్పు ఉందని భావిస్తోంది. దాంతో దాని మీద సుప్రీం కోర్టు ఏమి చెబుతుంది అన్నది చూస్తోంది. చట్టాలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని సుప్రీం కోర్టు కనుక తీర్పు చెబితే అపుడు మూడు రాజధానుల బిల్లుని సభలో ప్రవేశపెట్టి చట్టం చేయడానికి వైసీపీ చూసే అవకాశం ఉందని అంటున్నారు. మరో వైపు చూస్తే కేంద్రం రాష్ట్రానిదే ఇష్టమని చెప్పి ఊరుకున్నా ఈ విషయంలో ఏపీ సర్కార్ కి ఊరట అని అంటున్నారు. ఇదిలా ఉంటే అమరావతి రాజధాని విషయంలో ఇంకా ముసుగులో గుద్దులాట ఎందుకు అని ఏకంగా సీఎం జగన్ విశాఖే మన రాజధాని అని ప్రకటించేశారు అంటున్నారు. అయితే సీఎం జగన్ ఈ విషయంలో వ్యూహాత్మకమైన వైఖరి తీసుకున్నా సుప్రీం కోర్టు మీదనే అందరి దృష్టి ఉందని అంటున్నారు. సుప్రీం కోర్టు చెప్పిందే ఫైనల్ గా ఉంటుంది కాబట్టి ఏమి నిర్ణయం వెలువడుతుంది అన్నది చూడాలని అంటున్నారు. ఏది ఏమైనా చలి కాలం ఇంకా కొనసాగుతుండగానే ఏపీలో మూడు రాజధానుల మీద జగన్ మరోసారి మంట పెట్టి రేపారని అంటున్నారు. మరి దీని మీద సుప్రీం కోర్టు తీర్పు పూర్తిగా తెర వేయగలదని అంటున్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులలో
# చెవుడు, దృష్టి లోపం ఉన్న నకిలీ వికలాంగులను గుర్తించాలి

**జనగామ జనవరి 31 (ప్రజామంటలు):** ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో నకిలీ వికలాంగులను గుర్తించి, సదరం సర్టిఫికెట్ ఉన్న ఉపాధ్యాయులకు ప్రాధాన్యత ఇవ్వాలని, 2016 వికలాంగుల చట్టం ప్రకారం నిజమైన వికలాంగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్డీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ డిమాండ్ చేశారు. మంగళవారం జనగామ పట్టణంలోని జిల్లా ప్రజాసంఘాల కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షులు పాముకుంట్ల చందు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎన్పిఆర్డీ జనగామ జిల్లా కమిటీ సమావేశానికి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ 2012 నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నకిలీ ఉపాధ్యాయ వికలాంగులు ఉన్నారని వారిని గుర్తించి, చర్యలు తీసుకోవాలనీ అనేక సార్లు ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి, జిల్లా ఉన్నతాధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఎటువంటి ప్రయోజనం జరగలేదన్నారు. శారీరక వికలాంగులకంటే చెవుడు, దృష్టి లోపం ఉన్న వారిలో ఎక్కువ మంది నకిలీలు ఉన్నారని ఆరోపించారు. 2012లో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా దొంగచెవుడు టీచర్ల దందాల్లో సస్పెండ్ అయ్యి, ఆ తర్వాత పెండింగ్ విచారణలో మళ్ళీ నియామకమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వికలాంగుల పేరిట మెడికల్ ధ్రువీకరణ పత్రాలు సంపాదించిన ఉపాధ్యాయులందరికి ముందస్తుగా స్థానిక జనగామ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులతో ఫిజికల్ వెరిఫికేషన్ చేయించాలన్నారు. సదరం సర్టిఫికెట్ ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలలో ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సదరం సర్టిఫికెట్ కాకుండా ఇతరత్రా మ్యానువల్ సర్టిఫికెట్లు సమర్పించే అవకాశం ఇవ్వొద్దని తెలిపారు. 2016 వికలాంగుల చట్టం ప్రకారం నిజమైన వికలాంగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు నీకిలీలను గుర్తించి, వారికి నకిలీ సర్టిఫికెట్ లు ఇచ్చిన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. నకిలీలను



గుర్తించకపోతే ఎన్పిఆర్డీ నకిలీ వికలాంగ ఉపాధ్యాయులను గుర్తిస్తుందని, అవసరం అయితే పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురేందర్, జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల రాజేశ్వరి, పిట్టల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు బండవరం శ్రీదేవి, కొత్తపల్లి రమేష్, జిల్లా కోశాధికారులు ఇట్టబోయిన మధు, నామాల రాజు, జిల్లా కమిటీ సభ్యురాలు మోతే వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అభినందన సేవారత్న అవార్డు 2023
# కవి సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

**జనగామ జనవరి 31 (ప్రజామంటలు):** ఫిబ్రవరి 1న జనగామలో అభినందన సోషల్ సర్వీసు సొసైటీ జిల్లా 20వ వార్షికోత్సవం సందర్భంగా సమకాలీన సమస్యలపై కవి సమ్మేళనం, రాష్ట్ర హస్తకళా అవార్డు గ్రహీత, జనగామ రచయితల సంఘం, అధ్యక్షుడు అయిలా సోమనర్సింహచారి 50వ జన్మదిన వేడుకల నేపథ్యంలో అభినందన సేవారత్న అవార్డు 2023 ప్రధానంగా చేసే కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు విజయ కాన్ఫరెన్స్ హాల్లో జరుగుతుందని, కవులు కళాకారుల ఐక్యవేదిక,కన్వీనర్ జి.కృష్ణ అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో డాక్టర్ సి.హెచ్.రాజమౌళి, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, డాక్టర్ రుద్రోజు శిరీష,కేశోజు రుక్మాచారి,రంగు బాల లక్ష్మి, అంబాల ఆంజనేయులు, మూల రవి, సాదిక్ అలీ, అయిలా మధుసూదన చారి, సోమబ్రహ్మాచారి, దిగోజు నర్సింహచారి, పానుగంటి రామమూర్తి, పెట్లోజు సోమేశ్వరాచారి, లగిశెట్టి ప్రభాకర్, చిలుమోజు సాయికిరణ్ పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా చేయాలని ప్రధాన కార్యదర్శి అంబాల శివనాద్ గౌడ్, గడ్డం మనోజ్ కుమార్



కోరారు. ఈ కార్యక్రమంలో జి. కృష్ణ, సోమేశ్వరాచారి, లగిశెట్టి ప్రభాకర్, సోమనర్సింహచారి, అంబాల శివనాద్ గౌడ్ గడ్డం మనోజ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం

**జగిత్యాల జనవరి 31 (ప్రజామంటలు):** జగిత్యాల అర్బన్ మండల ఎంపీపీ ములాసపు లక్ష్మి అధ్యక్షతన జరిగిన సర్వ సభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత. అనంతరం పదవి విరమణ అవుతున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి స్వరూప రాణి ని శాలువాతో సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ. అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ మండల అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. అలాగే మాస్టర్ ప్లాన్ గురించి మాట్లాడుతూ గౌరవ శాసనసభ్యులు సంజయ్ కుమార్, మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్రియతమ నాయకురాలు కల్వకుంట్ల కవితక్క. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ల సహకారంతో తప్పకుండా మాస్టర్ ప్లాన్ ను రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ గారు ప్రజల మేలు కోసం పనిచేసే ప్రభుత్వం కాబట్టి మాస్టర్ ప్లాన్ ను స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారని అన్నారు. ఈరోజుల్లో రైతులను గుండెల్లో పెట్టుకొని చూసుకునే ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం మరియు అన్నదాతకు అండగా నిలిచింది దేశంలోనే కేసీఆర్ ఒక్కరే అని అన్నారు. కాబట్టి రైతు ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మహేష్, అర్బన్ మండల సర్పంచులు



గంగాధర్, ప్రభాకర్, లక్ష్మ రెడ్డి, రౌతు జయ ఎంపీటీసీలు శేఖర్ రెడ్డి, మల్లా రెడ్డి, డిఎల్పిఓ, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ నెక్స్ట్ జెన్లో ఫ్రూట్స్ డే

**హుజూరాబాద్ జనవరి 31 (ప్రజామంటలు):** హుజూరాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో మంగళవారం కిండర్ గార్టెన్ లో ఫ్రూట్స్ డే ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలు సేకరించిన ఫ్రూట్స్ తో వివిధ ఆకృతులను పాఠశాల పిల్లలు, టీచర్లు తయారు చేశారు. పాఠశాల టీచర్లు పండ్లు వాటి యొక్క ప్రాముఖ్యత, కలర్స్ గురించి పిల్లలకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ మాట్లాడుతూ.... మన దైనందిక జీవితంలో పండ్లని తప్పకుండా తీసుకోవాలని వాటి నుంచి వచ్చే విటమిన్స్ మనలో రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తుందని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ.... పండ్లలో పోషక విలువలు పుష్కలంగా లభిస్తాయని, వాటిని ప్రతిరోజు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో పిల్లలు రైమ్స్ పాడినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, టీచర్లు పాల్గొన్నారు.







## అర్ధరాత్రి మహిళా డిప్యూటీ కలెక్టర్ గదిలోకి వెళ్లేందుకు డిప్యూటీ తహసీల్దార్ యత్నం

**అమరావతి జనవరి 31 (ప్రజామంటలు):** శిక్షణలో ఉన్న ఓ డిప్యూటీ తహసీల్దార్.. మహిళా డిప్యూటీ కలెక్టర్ గదిలోకి అర్ధరాత్రి సమయంలో వెళ్లేందుకు యత్నించాడు. డిప్యూటీ కలెక్టర్ అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించింది. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. గుంటూరు జిల్లాలోని ఏపీ హెచ్ఆర్డీఐ శిక్షణా కేంద్రంలో డిప్యూటీ తహసీల్దార్గా సతీశ్ అనే యువకుడు శిక్షణ తీసుకుంటున్నాడు. అదే కేంద్రంలో ఓ మహిళా డిప్యూటీ కలెక్టర్గా శిక్షణ తీసుకుంటుంది. అయితే ఆమె నివాసముంటున్న వీకేఎన్కే అపార్ట్మెంట్ వద్దకు సతీశ్ సోమవారం అర్ధరాత్రి వెళ్లాడు. ఆ తర్వాత డిప్యూటీ కలెక్టర్ గది తలుపులు కొట్టాడు. అప్రమత్తమైన ఆమె 112కు ఫోన్ చేశారు. దీంతో మంగళగిరి గ్రామీణ ఎస్ఐ రమేశ్ బాబు తన సిబ్బందితో ఘటనాస్థలికి చేరుకుని డిప్యూటీ తహసీల్దార్ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు

# పని హక్కుకు ఊపిరి పోస్తారా?

పనిహక్కును మరింతగా పటిష్ఠం చేయవలసిన అవసరం లేదూ? జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (నరెగా) లబ్ధిదారులు దేశవ్యాప్తంగా 30 కోట్ల మంది ఉన్నారు. 2023–24 ఆర్థిక సంవత్సర కేంద్ర బడ్జెట్ వారికి ఒక జీవన్మరణ సమస్య అయ్యే అవకాశమున్నది. పని ప్రదేశంలో కార్మికుల హాజరు కోసం కేంద్రం తీసుకువచ్చిన 'నేషనల్ మానిటరింగ్ మొబైల్ అప్లికేషన్' (ఎన్ఎంఎంఎస్) పద్ధతి, కార్మికుల ఆధార్ అథెంటికేషన్ లాంటి మార్పులు ఇప్పటికే గ్రామీణ పేదలను పెద్ద ఎత్తున ఉపాధి హామీకి దూరం చేస్తున్నాయి. కొత్త బడ్జెట్లో ఈ పథకానికి కేటాయింపులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం భవిష్యత్తుపై కేంద్ర ప్రభుత్వ ధోరణిని సూచించబోతున్నాయి. అసలు విషయంలోకి వెళ్లే ముందు మన దేశంలో 'పని హక్కు' అనే భావన, పని హక్కు కల్పిస్తామన్న వాగ్దానంతో ముందుకొచ్చిన ఉపాధి హామీ చట్టం గురించి కొన్ని మౌలిక అంశాలను గుర్తుచేసుకుందాం. పనికి సంబంధించిన అన్ని వ్యవహారాలలో వివక్ష లేకుండా ఉండడం, బలవంతపు పని నిషేధం, న్యాయమైన, అనుకూలమైన పని పరిస్థితులు, ట్రేడ్ యూనియన్ సంబంధిత హక్కులు, న్యాయమైన వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, సమాన విలువ కలిగిన పనికి సమాన వేతనం తదితర అంశాలు పని హక్కులో నిబిడీకృతంగా ఉన్నాయి. భారత రాజ్యాంగం 'పని హక్కు'ని ప్రాథమిక హక్కుగా గుర్తించలేదు. అయితే ఓల్గా టెల్లిస్ %ఽ% ఓర్స్ వర్సెస్ బాంబే మునిసిపల్ కార్పొరేషన్ %ఽ% అదర్స్ కేసులో పని హక్కును జీవించే హక్కులో అంతర్భాగమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పని హక్కుకు దేశ సర్వోన్నత న్యాయస్థానం ఆమోదం తెలుపటంతో ఆ హక్కును సంపూర్ణంగా సాకారం చేయాలనే డిమాండ్ వామపక్ష పార్టీలు, పౌరసమాజం నుంచి ఊపందుకున్నది. తాను అధికారంలోకి వస్తే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువస్తానని కాంగ్రెస్ పార్టీ 2004 ప్రారంభంలో వాగ్దానం చేసింది. 2004 సార్వత్రిక ఎన్నికల అనంతరం కాంగ్రెస్ సారథ్యంలో ఏర్పడిన నేతృత్వంలోని యూపీఏ కూటమి అధికారంలోకి వచ్చింది. డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలోని యూపీఏ



ప్రభుత్వానికి విధాన నిర్ణయాలలో తోడ్పడేందుకై సోనియా గాంధీ చైర్ పర్సన్గా విశ్రాంత ఐఏఎస్ అధికారిణి అరుణా రాయ్, ప్రజా ఆర్థికవేత్తగా పేరుపడిన 'జీన్డ్రేజ్' తదితరులతో 'జాతీయ సలహా మండలి' ఏర్పడింది. 2004 ఆగస్టులో ఈ సలహామండలి కేంద్ర ప్రభుత్వానికి 'జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం' ముసాయిదాను నివేదించింది. అయితే మన్మోహన్ ప్రభుత్వం ఆ ముసాయిదాను యథాతథంగా కాకుండా అనేక మార్పులు చేర్పులతో ఆమోదించింది. దానికనుగుణంగా యూపీఏ ప్రభుత్వం 'జాతీయ గ్రామీణ ఉపాధి హామీ బిల్లు%--% 2004'ను 2004 డిసెంబర్ 21న పార్లమెంటులో ప్రవేశపెట్టింది. భాగస్వామ్య వామపక్ష పార్టీల ఒత్తిడితో ఆ బిల్లును గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘానికి నివేదించారు. కొన్ని సానుకూల మార్పులతో అంతిమంగా ఆ బిల్లును 2005 ఆగస్టు 23న లోక్సభలో ఆమోదించారు. దేశ వ్యాప్తంగా, బాగా వెనుకబడిన 300 జిల్లాలలో గ్రామీణ ఉపాధి హామీ పనులు 2006లో ప్రారంభమయ్యాయి. 2008 నాటికి ఆ చట్టం అమలు దేశంలోని అన్ని గ్రామీణ జిల్లాలకూ విస్తరించింది. 2009లో చట్టం పేరు మార్చి 'మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం'గా పునఃనామకరణం చేశారు. 'జాతీయగ్రామీణ ఉపాధి హామీ చట్టం%--%2005' ప్రకారం నమోదు చేసుకున్న గ్రామీణ కుటుంబాలకు సాలీనా కనీసం 100 రోజులు పని కల్పించాలి. వ్రాతపూర్వకంగా పని కోరుకున్న కార్మికులకు, దరఖాస్తు చేసుకున్న 15 రోజులలోగా పని కల్పించాలి. ఒకవేళ పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి చెల్లించాలి. ఈ విధంగా ఉపాధి కల్పిస్తామనే హామీ భారతదేశ దేశ పౌరులకు ప్రప్రథమంగా పరిమితంగానైనా లభించింది. అలానే పని పూర్తి చేసిన 15 రోజుల లోపు వేతనాలు చెల్లించాలి. లేని పక్షంలో ఆలస్యపు పరిహారం ఇవ్వాలి. స్త్రీ పురుషులకు సమాన వేతనాలు చెల్లించాలి పథకం క్రింద పనుల ఎంపిక నిర్ణయం స్థానికంగా గ్రామ సభలు తీసుకుంటాయి. ఇవన్నీ గ్రామణ ఉపాధి హామీ చట్టంలోని ప్రశంసనీయమైన సుగుణాలు. అయితే ఆ చట్టంలో కొన్ని పరిమితులు ఉన్నాయి. ఆ పరిమితుల వల్ల ఆ చట్టం పనిహక్కుకు ఐక్యరాజ్యసమితి ఇచ్చిన సమగ్ర నిర్వచన స్ఫూర్తిని అందుకోలేకపోయిందని అర్థమవుతుంది. చట్టాన్ని కేవలం గ్రామీణ ప్రాంత కుటుంబాలకే పరిమితం చేయడమే అందుకొక ఉదాహరణ. మరో ముఖ్యమైన విషయమేమిటంటే ఒక ఏడాదిలో కేవలం 100 రోజుల పనికి మాత్రమే హామీ ఇవ్వడం వలన పని హక్కు కల్పన పాక్షికమే అయింది. వేతనాలను నిర్ణయించడంలో కూడా ఉపాధి హామీ చట్టం ఐక్యరాజ్యసమితి 'పని హక్కు' స్ఫూర్తికి విరుద్ధంగా ఉంది. దేశంలో ఉపాధి హామీ వేతనాలు దేశ స్వాతంత్ర్యం అనంతరం సామాజిక మార్పు లక్ష్యంగా వచ్చిన 'కనీస వేతనాల చట్టం%--% 1948' కింద నోటిఫై అయిన వేతనాల కంటే కనీసం 30 నుంచి 40 శాతం తక్కువగా ఉన్నాయి. కనీస వేతనాల చట్ట ఉల్లంఘన భారత రాజ్యాంగం పౌరులకు వాగ్దానం చేసిన 'జీవించే హక్కును' నిరాకరించడమే కాదూ? పలు సందర్భాలలో కోర్టులు ఈ విషయాన్ని తప్పుపట్టినా కార్మికులకు న్యాయం జరగడం లేదు. ఇన్ని పరిమితుల మధ్య కూడా వ్యవసాయ వేతనాలు పెంపు, కులాల అంతరాల తగ్గింపు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం, గ్రామాల్లో సుస్థిర వనరుల కల్పనలో ఉపాధి హామీ చట్టం కీలకపాత్ర పోషించింది. దళితుల, ఆదివాసీల భూముల అభివృద్ధి పనులు ఈ చట్టం అమలు వల్ల సాధ్యమయ్యాయని పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. ఉపాధి హామీ పథకం దుర్భర దారిద్ర్యంలోకి జారిపోకుండా 32 శాతం మంది పేదలను ఆదుకున్నదని, 45 శాతం మహిళలు పేదరికం నుంచి బయట పడ్డారని 'నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎకనామిక్ రీసెర్చ్' సంస్థ నిర్ధారించింది. ప్రస్తుతం 'ఉపాధి హామీ చట్టం' ప్రపంచంలో అతి పెద్ద ఉపాధి కల్పన కార్యక్రమం అని ప్రపంచ బ్యాంకు అభివర్ణించింది. గ్రామీణ ఉపాధి హామీ చట్టంలోని లోపాలూ, పరిమితులు పక్కన పెడితే నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక పథకం ప్రకారం చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి పలు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ పథకం ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలవుతుంది. దాదాపు 90శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తే 10శాతం నిధులు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుతుంది. సమస్యేమిటంటే కేంద్రం ఈ ఉపాధి కల్పన కార్యక్రమానికి అవసరమైన నిధులు కేటాయించడం లేదు. 2022%--%23 సంవత్సరానికి 2.4 లక్షల కోట్లు అవసరమయితే కేంద్రం కనీసం లక్ష కోట్లు కూడా కేటాయించలేదు. ఇలా అవసరమైన బడ్జెట్ కేటాయింపులు చేయకపోవడంతో గ్రామీణ పేదలకు పని దొరకకుండా పోతున్నది. పని నిరాకరించిన పక్షంలో చెల్లించాల్సిన నిరుద్యోగ భృతి ఊసే లేదు.



## ప్రెగ్నెంట్ ఉమన్ గా అనసూయ

అనసూయ మరోసారి తల్లయ్యింది. ఆమె గర్భం దాల్చారు. అనసూయ ఈ వయసులో అమ్మ కావడం ఏమిటని మీకు ఆశ్చర్యం కలగవచ్చు. అసలు విషయం ఏమిటంటే%ూా% అనసూయ లేటెస్ట్ మూవీ రంగమార్తాండ. దర్శకుడు కృష్ణవంశీ తెరకెక్కిస్తున్నారు. మరాఠీ చిత్రం నటసామ్రాట్ రీమేక్ గా తెరకెక్కుతుంది. చాలా రోజులుగా మూవీ చిత్రీకరణ జరుపుకుంటుంది. త్వరలో విడుదల చేయనున్నారని సమాచారం. ప్రమోషన్స్ సైతం షురూ చేశారు.మెగాస్టార్ చిరంజీవి సహకారం తీసుకున్నారు కృష్ణవంశీ. ఆయన వాయిస్ ఓవర్ అందిస్తున్నట్లు తెలుస్తుంది. రంగమార్తాండ చిత్రంలో ప్రకాష్ రాజ్-రమ్యకృష్ణ ప్రధాన పాత్రలు చేస్తున్నారు . బ్రహ్మానందం ఓ కీలక రోల్ చేస్తున్నారు. శివాత్మిక రాజశేఖర్, అనసూయలు కూడా నటిస్తున్నారు. రంగమార్తాండ వర్కింగ్ స్టిల్ ఒకటి అనసూయ ఇన్స్టాగ్రామ్ లో షేర్ చేశారు. సదరు ఫోటోలో పెళ్లి కూతురిగా శివాత్మిక కూర్చుని ఉన్నారు. శివాత్మిక తల్లిదండ్రులైన ప్రకాష్ రాజ్, రమ్య కృష్ణ ఆమెతో పాటు పెళ్లిపందిరిలో పక్కన ఉన్నారు. సదరు ఫ్రేమ్ లో అనసూయ కూడా ఉంది. అనసూయ లుక్ చూస్తే అనేక ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. అనసూయ రంగమార్తాండ చిత్రంలో ప్రెగ్నెంట్ ఉమన్ గా నటిస్తున్నారని క్లియర్ గా తెలుస్తుంది. అనసూయ షేర్ చేసిన వర్కింగ్ స్టిల్ లో ఆమె గర్భంతో కనిపించారు. ఈ క్రమంలో అనసూయ పాత్రపై ఆసక్తి పెరిగింది. నిజానికి అనసూయ రంగమార్తాండ మూవీలో దేవదాసి రోల్ చేస్తున్నారనే ప్రచారం జరిగింది. తాజాగా వెలుగులోకి వచ్చిన ఫోటో దేవదాసి అనే వాదనను ఖండించేదిగా ఉంది. ప్రకాష్ రాజ్ ఫ్యామిలీ మెంబర్ లేదా మరో కూతురు రోల్ అనసూయ చేస్తున్నారేమో అనిపిస్తుంది. గతంలో థాంక్ యూ బ్రదర్ మూవీలో అనసూయ ప్రెగ్నెంట్ లేడీ రోల్ చేశారు. రంగమార్తాండ చిత్రంలో మరోసారి ఈ ఛాలెంజింగ్ రోల్ ట్రై చేశారు. కాగా అనసూయ లేటెస్ట్ మూవీ మైఖేల్ విడుదలకు సిద్ధమైంది. ఫిబ్రవరి 3న వరల్డ్ వైడ్ విడుదల కానుంది. సందీప్ కిషన్ హీరోగా నటించిన మైఖేల్ మూవీ క్రైమ్ డ్రామాగా తెరకెక్కింది. విజయ్ సేతుపతి మరో ప్రధాన పాత్ర చేస్తున్నారు. దివ్యాంశ కౌశిక్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ మూవీపై పరిశ్రమలో పాజిటివ్ బజ్ ఉంది. అలాగే పుష్ప 2 సెట్స్ పై ఉంది. లేటెస్ట్ షెడ్యూల్ కోసం ఇటీవల పుష్ప 2 టీమ్ వైజాగ్ వెళ్లారు. ఈ చిత్రంలో అనసూయ దాక్షాయణిగా లేడీ విలన్ రోల్ చేస్తున్నారు. నటిగా బిజీ అయిన అనసూయ యాంకరింగ్ కి గుడ్ బై చెప్పేశారు.

## తమ్ముడికి అన్నే పోటీ!!



ఇండియాస్ మోస్ట్ టాలెంటెడ్ హీరోస్ లిస్టు తీస్తే అందులో టాప్ 5 ప్లేస్ లో ఉండే హీరో 'ధనుష్'. స్టార్ యాక్టర్ గా నేషనల్ అవార్డ్స్ గెలుచుకున్న ధనుష్ లాంగ్వేజస్ లో సంబంధం లేకుండా సినిమాలు చేస్తుంటాడు. హిందీ, తమిళ్, ఇంగ్లీష్ ఇలా ఏ భాషలో అయినా సినిమా చేసే ధనుష్ తన కెరీర్ లో మొదటిసారి తెలుగు-తమిళ భాషల్లో నటిస్తున్న బైలింగ్వల్ సినిమా 'వాతి/సార్'. వెంకీ అట్లూరి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని సితార ఎంటర్టైన్మెంట్స్ ప్రొడ్యూస్ చేస్తుంది. సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీ ఫిబ్రవరి 17న ఆడియన్స్ ముందుకి రావడానికి రెడీ అవుతోంది. విజయవాడ నేపథ్యంలో 1990ల ప్రాంతంలో జరిగిన కథగా 'వాతి' సినిమా తెరకెక్కింది. ఈ మూవీలో ధనుష్ జూనియర్ లెక్చరర్ గా కనిపించనున్నాడు. సాంగ్స్ తో, టీజర్ తో 'వాతి' సినిమాపై అంచనాలు పెంచుతున్న చిత్ర యూనిట్ త్వరలో ట్రైలర్ ని కూడా రిలీజ్ చెయ్యనున్నారు. ఫిబ్రవరి 17న 'సార్' సినిమా తెలుగులో రిలీజ్ అయ్యే టైంలో సమంతా నటించిన 'శాకుంతలం' సినిమా రిలీజ్ అవుతుంది. హిందీ నుంచి 'షెహజాదా' రంగంలోకి దిగుతుంది, ఈ మూవీ ప్రభావం తెలుగు రాష్ట్రాల్లో పెద్దగా ఉండదు కాబట్టి పట్టించుకోవాల్సిన అవసరం లేదు కానీ మాస్ కా దాస్ నటించిన 'దాస్ కా ధమ్కీ' సినిమా కూడా ఫిబ్రవరి 17నే ఆడియన్స్ ముందుకి రానుంది. గీత ఆర్ట్స్ ప్రొడ్యూస్ చేస్తున్న 'వినరో భాగ్యము విష్ణు కథ' సినిమా ఫిబ్రవరి 17నే రిలీజ్ కానుంది. మరోవైపు మార్వెల్ నుంచి 'యాంట్ మాన్ అండ్ ది వాస్ప్: క్వాంటుమేనియా' సినిమా %ూా% సెంటర్స్ ని టార్గెట్ చేస్తూ ఫిబ్రవరి 17నే ప్రేక్షకుల ముందుకి రానుంది. తెలుగులో 'సార్' సినిమా హిట్ అవ్వాలి అంటే ఇన్ని సినిమాలని దాటి ప్రేక్షకులని మెప్పించాలి. టాలీవుడ్ లో ధనుష్ సినిమా పరిస్థితి ఇలా ఉంటే కోలీవుడ్ లో మాత్రం ఇందుకు భిన్నంగా ధనుష్ మూవీకి, తన అన్న సెల్వ రాఘవన్ హీరోగా నటిస్తున్న సినిమానే పోటీగా రానుంది. డైరెక్టర్ నుంచి యాక్టర్ గా మారిన సెల్వ రాఘవన్ ప్రస్తుతం 'బకాసురన్' అనే సినిమా చేస్తున్నాడు. ఈ మూవీ ఫిబ్రవరి 17నే రిలీజ్ కానుంది. దీంతో ఒకే డేట్ ని అన్నదమ్ముల సినిమాలు ఆడియన్స్ ముందుకి వస్తున్నాయి. మరి సెల్వ రాఘవన్ తమ్ముడి కోసం వెనక్కి తగ్గి సోలో రిలీజ్ ఇస్తాడా లేక తమ్ముడు తమ్ముడే పేకాట పేకాటే అన్నట్లు పోటీకి దిగుతాడా అనేది చూడాలి.

## లాంఛనంగా నాని 30 ప్రారంభం

నాచురల్ స్టార్ నాని లేటెస్ట్ మూవీ అంటే సుందరానికీ మూవీ ఆ మధ్య విడుదలై ఓకే అనిపించుకున్న సంగతి తెలిసిందే. కంటెంట్ బాగున్న ఎందుకో పెద్దగా కనెక్ట్ కాలేదు జనాలకు. దీంతో కలెక్షన్స్ అనుకున్న రేంజ్‌లో రాలేదు. ఇక గత యేడాది నాచురల్ స్టార్ నాని హీరోగా వచ్చిన ' శ్యామ్ సింగరాయ్ తో మంచి సక్సెస్ అందుకున్నారు నాని. అంతకు ముందు నాని నటించిన రెండు చిత్రాలు 'వీ', 'టక్ జగదీష్' సినిమాలు ఓటీటీ వేదికగా విడుదలై పరవాలేదనిపించాయి. ఇక లేటెస్ట్‌గా నాని కొత్త దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తో 'దసరా' అనే ఓ మాస్ యాక్షన్ సినిమాను చేస్తోన్నసంగతి తెలిసిందే . కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాలో నాని ధరణి పాత్రలో నటిస్తున్నారు. కీర్తి సురేష్ వెన్నెలగా కనిపించనుంది. సింగరేణి నేపథ్యంలో భారీగా వస్తోన్న ఈ చిత్రాన్ని మార్చి 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్ కానుంది. దసరా విడుదలకు రెడీ అవుతుండడంతో నాని కొత్త సినిమాను ప్రారంభించారు. నాని కెరీర్‌లో 30వ సినిమాగా వస్తోన్న ఈ మూవీని కొత్త దర్శకుడు శౌర్యవ్ డైరెక్ట్ చేయనున్నారు. సీతారామం బ్యూటీ మృణాల్ థాకూర్ హీరోయిన్‌గా చేస్తోంది. ఇక ఈ సినిమా ఈరోజు హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభం అయ్యింది. ఈ చిత్ర ప్రారంభానికి మెగాస్టార్ చిరంజీవి హాజరైయ్యారు. చిరంజీవితో పాటు రచయిత విజయేంద్ర ప్రసాద్ కూడా హాజరై టీమ్ ఆల్ దిబెస్ట్ చెప్పారు. ఈ చిత్రానికి మలయాళీ సంగీత దర్శకుడు హీషమ్ అబ్దుల్ సంగీతం అందిస్తున్నారు. వైరా ఎంటర్టైన్మెంట్స్‌పై మోహన్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఇక నాని దసరా విషయానికి వస్తే.. విడుదల నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా టీమ్ టీజర్‌ను విడుదల చేసింది. తెలుగు టీజర్‌ను రాజమౌళి రిలీజ్ చేశారు. టీజర్ మాత్రం మామూలుగా లేదని అంటున్నారు నెటిజన్స్. ఊరమాస్ రెస్పాన్స్ వస్తోంది. యూట్యూబ్‌లో తెలుగు టీజర్ ఇప్పటికే 5 మిలియన్ పైగా వ్యూస్‌తో అదరగొడుతోంది. నాని యాక్టింగ్, కెమెరా వర్క్, బ్యాగ్రౌండ్ స్కోర్ ఓ రేంజ్‌లో ఉన్నాయని అంటున్నారు. ముఖ్యంగా కొత్త దర్శకుడు శ్రీకాంత్ ఇరగదీశాడని.. సినిమా బ్లాక్ బస్టర్ అని అంటున్నారు. ప్యాన్ ఇండియా స్థాయిలో ఈ టీజర్‌ను ఐదు భాషల్లో రిలీజ్ చేస్తే.. అన్ని భాషల్లోను అదిరింది రెస్పాన్స్. ముఖ్యంగా నాని మాస్ స్టైల్ యాక్షన్ సీన్స్, రస్టిక్ విజువల్స్ బాగున్నాయని అంటున్నారు. ఇక ఈ సినిమా టీజర్‌పై రాజమౌళి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఈ సినిమా కోసం నాని మేకోవర్ అదిరిందని.. కొత్త దర్శకుడు ఇలాంటి ఇంపాక్ట్ క్రియేట్ చేయడం బాగుందన్నారు. ముఖ్యంగా టీజర్‌లో లాస్ట్ షాట్ తోప్ అంటూ.. దర్శకుడికి ఆల్ ది బెస్ట్ శ్రీకాంత్ అంటూ ట్వీట్ చేశారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. సత్యన్ సూర్యన్ ఫోటోగ్రఫి. ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. మార్చి 30న దేశవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.



## గోల్డెన్ టమోటో అవార్డు గెలుచుకున్న ఆర్ఆర్ఆర్

పాన్ ఇండియా చిత్రం ఆర్ఆర్ఆర్ రాజమౌళి డైరెక్ట్ చేసిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. ఇప్పటికే అంతర్జాతీయ స్థాయిలో పలు అవార్డులు అందుకున్న ఈ సినిమా ఆస్కార్‌కు చేరువలో ఉంది. ఇందులోని నాటు నాటు పాట బెస్ట్ ఒరిజినల్‌గా సాంగ్‌గా ఆస్కార్‌కు నామినేట్ అయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు మోత మోగిస్తున్న ఈ మూవీ తాజాగా మరో అంతర్జాతీయ స్థాయి అవార్డును సొంతం చేసుకుంది. రోటెన్ టొమాటోస్ వారి గోల్డెన్ టమోటో అవార్డును ఆర్ఆర్ఆర్ గెలుచుకుంది. రోటెన్ టొమాటోస్ సంస్థ ఈ ఏడాది నిర్వహించిన ఫ్యాన్స్ ఫేవరేట్ 2022 చిత్రాల జాబితాలో ఆర్ఆర్ఆర్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఏడాదికి గాను గోల్డెన్ టమోటో అవార్డుకు 'అవతార్ 2: ది వే ఆఫ్ వాటర్, టాప్ గన్, బ్యాట్‌మెన్' వంటి పలు హాలీవుడ్ చిత్రాలతో పోటీ పడిన ఆర్ఆర్ఆర్ మూవీ వాటిన్నింటిని వెనక్కి నెట్టి మొదటి స్థానంలో నిలవడం విశేషం. ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రియులను ఆకట్టుకుని ఆర్ఆర్ఆర్ మూవీ ఫ్యాన్స్ ఫేవరేట్ మూవీ 2022గా నిలిచినట్లు తాజాగా రోటెన్ టొమాటోస్ సంస్థ అధికారిక ప్రకటన ఇచ్చింది. దీంతో 2022 ఫ్యాన్స్ ఫేవరేట్ మూవీ గోల్డెన్ టమోటో అవార్డుకు ఆర్ఆర్ఆర్ ఎన్నికైనట్లు ఈ సందర్భంగా సదరు సంస్థ వెల్లడిచింది. కాగా హాలీవుడ్‌కు చెందిన ఈ రోటెన్ టొమాటోస్ వెబ్ సైట్ ప్రతి సినిమాకు ప్రేక్షకుల రేటింగ్ ఇస్తుంటుంది. అలాగే ప్రతి ఏటా మంచి సినిమాలకు గోల్డెన్ టొమాటో అవార్డులను ప్రకటిస్తుంది. అలాగే ఈ ఏడాది ఎంతో ఆదరణ పొందిన అవతార్: ద వే ఆఫ్ వాటర్, ది బ్యాట్‌మెన్, టాప్ గన్, ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్ వంటి చిత్రాలతో పాటు ఆర్ఆర్ఆర్ మూవీకి జనవరి 12న ఓటింగ్ నిర్వహించింది. మొదటి వారం కాస్తా తక్కువ ఓట్లు తెచ్చుకున్న ఆర్ఆర్ఆర్ రెండో వారానికి అత్యధిక ఓట్లు అందుకుని అగ్రస్థానంలో నిలిచింది. దీని తర్వాత స్థానాల్లో టాప్ గన్: మావేరిక్, ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆన్ ఎట్ వన్స్, ది బ్యాట్‌మెన్, అవతార్: ది వే ఆఫ్ వాటర్ చిత్రాలు తర్వాత స్థానాల్లో ఉన్నాయి.



## కొత్త హిస్టరీ క్రియేట్ చేస్తోన్న పఠాన్ మూవీ

కింగ్ ఖాన్ షారుఖ్ ఖాన్ నటించిన పఠాన్ మూవీ బాలీవుడ్ బాక్సాఫీస్ నే రివైవ్ చేసే రేంజులో కలెక్షన్స్ ని రాబడుతోంది. అయిదు రోజుల్లో అయిదు వందల కోట్లు రాబట్టిన పఠాన్, హిందీ బాక్సాఫీస్ దగ్గర ఉన్న రికార్డులన్నీ బ్రేక్ చేసి కొత్త హిస్టరీ క్రియేట్ చేస్తోంది. ఫస్ట్ వీకెండ్ కి 600 కోట్ల గ్రాస్ ని టచ్ చెయ్యడానికి సిద్ధంగా ఉన్న పఠాన్, ఫుల్ రన్ లో బాహుబలి 2, %ఖ+ఫ్% 2 సినిమాల హిందీ కలెక్షన్స్ ని బ్రేక్ చేస్తుందని ట్రేడ్ వర్గాలు ప్రిడిక్ట్ చేస్తున్నాయి. ప్రస్తుతం పఠాన్ సినిమా బుకింగ్స్ చూస్తుంటే థియేట్రికల్ రన్ కంప్లీట్ అయ్యే లోపు పఠాన్ సినిమా 800 కోట్లు రాబట్టే ఛాన్స్ ఉంది. పదేళ్ల తర్వాత హిట్ కొట్టిన షారుఖ్ తన బాక్సాఫీస్ స్టామినా ఎప్పటికీ తగ్గదని నిరూపిస్తున్నాడు. పఠాన్ బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల వర్షం కురిపిస్తున్న సమయంలో ఏ సినిమా రిలీజ్ అయినా అది కనిపించకుండా పోతుంది. ఈ విషయాన్ని అర్ధం చేసుకోని 'అల వైకుంఠపురం లో' సినిమాకి రీమేక్ గా తెరకెక్కుతున్న 'షెహజాదా' సినిమాని వారం వాయిదా వేశారు. కార్తీక్ ఆర్యన్ హీరోగా నటిస్తున్న ఈ మూవీ ఫిబ్రవరి 10న ఆడియన్స్ ముందుకి రావాల్సి ఉంది కానీ పఠాన్ సినిమా ర్యాంపేజ్ జరుగుతున్న సమయంలో 'షెహజాదా'ని రిలీజ్ చేస్తే ఆడియన్స్ ఈ మూవీని చూడడం అనేది జరగని పని. ఇది తెలుసు కాబట్టే మేకర్స్ 'షెహజాదా' సినిమాని ఫిబ్రవరి 10 నుంచి 17కి వాయిదా వేశారు. పఠాన్ సినిమాలాగే %ఖ+ఫ్% 2 మూవీ హిందీలో సెన్సేషనల్ కలెక్షన్స్ ని రాబడుతున్న సమయంలో కాస్త ఆగి రిలీజ్ చెయ్యకుండా మొండిగా తన సినిమా 'జెర్సీ'ని రిలీజ్ చేసి చేతులు కాల్చుకున్నాడు షాహిద్ కపూర్. జెర్సీ సినిమాకి జరిగినట్లు తన సినిమాకి జరగకూడదు అని భావించిన కార్తీక్ ఆర్యన్ 'షెహజాదా' సినిమాని వాయిదా వేసి చాలా మంచి పని చేశాడు.



## సమంత కట్టుకున్న చీర ఆకట్టుకుంది

నాగ చైతన్యతో విడిపోయిన తర్వాత సమంత ఇప్పుడు సినిమాల విషయంలో మరింత దూకుడుగా ఉంటున్నారు. అందులో భాగంగా ఆమె తాజాగా నటించిన లేటెస్ట్ సినిమా యశోద . ఈ సినిమా నవంబర్ 11న విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం ఈ సినిమా అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. సమంత నటిస్తోన్న మరో సినిమా శాకుంతలం . పౌరాణికం నేపథ్యంలో వస్తున్న ఈ సినిమాలో సమంత ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. గుణ శేఖర్ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ సినిమాను నీలిమా గుణ, దిల్ రాజు సంయుక్తంగా నిర్మించారు. ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదలవుతున్న సంగతి తెలిసిందే. కాళిదాసు రచించిన అభిజ్ఞాన శాకుంతలం ఆధారంగా ఎపిక్ ఫిల్మ్ మేకర్ గుణ శేఖర్ రూపొందించిన పౌరాణిక ప్రేమ కావ్యం 'శాకుంతలం'. ఈ మూవీ ప్రమోషన్స్ పెద్ద ఎత్తున సాగుతున్నాయి. అందులో భాగంగా విడుదలైన మూవీ ట్రైలర్, 'మల్లికా మల్లికా..' సాంగ్ సోషల్ మీడియాలో అందర్నీ ఆకట్టుకుంది. అయితే ఇప్పుడు శాకుంతలంలో సమంత డ్రెస్సింగ్, నగలు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారాయి. తాజాగా శాకుంతలం గురించి సమంత గురించి ఆసక్తికర విషయం ఒకటి ఇప్పుడ్డు ఫిలిం సర్కిల్స్ లో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో ఆమె కట్టుకున్న చీర.. వేసుకున్న నగలు ధరలు హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. పౌరాణిక చిత్రం ఈ లో సమంత ధరించిన చీర, నగలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి. సమంత క్యారెక్టర్ కోసం హైదరాబాద్‌కి చెందిన వసుంధర డైమండ్ రూఫ్ వారు ప్రత్యేకంగా నగలు డిజైన్ చేశారట. ఆమె ధరించిన నగల ధర ఏకంగా 93 కోట్ల రూపాయిలు అని తెలుస్తోంది. అలాగే ఈ కోసం సామ్ ఏకంగా 30 కిలోల బరువుండే శారీ కట్టుకోగా.. ఆ చీరతో ఏడు రోజుల పాటు సమంత షూట్ చేశారట. ఈ సినిమా విడుదల తేదిని ప్రకటించింది టీమ్. ఈ సినిమాను ఫిబ్రవరి 17న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. దీనికి సంబంధించి టీమ్ అధికారిక ప్రకటించింది. ఇక ఇదే రోజున విశ్వక్ సేన్ ధమ్కీ, ధనుష్ సర్ మూవీ, వినరో భాగ్యము విష్ణు కథ, యాంట్ మెన్, మైదాన్ సినిమాలు విడుదలకానున్నాయి.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com